జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :169 పేజీలు 8 వెల : 5 మార్చి 04 మంగళవారం 2025




# త్వరలో మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టుల భర్తీ

### 3వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశాం

### మెగా డీఎస్సీల ద్వారా త్వరలో 16,347 పోస్టుల భర్తీ

### అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి నారాలోకేశ్ సమాధానం



అమరావతి: రాష్ట్రంలోని అన్ని స్కూళ్లలో ప్రహారీల నిర్మాణానికి రూ.3వేల కోట్లు అవసరం అవుతుందని మంత్రి లోకేశ్ అన్నారు. అన్ని కాలేజీలు, స్కూళ్లలో 'ఈగల్' బృందాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. సోమవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల నేపథ్యంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధ్రానం ఇచ్చారు. స్కూళ్లలో ప్రహారీ నిర్మాణం, డీఎస్సీపై అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్ సమాధానం ఇచ్చారు. మెగా డీఎస్సీల ద్వారా త్వరలో 16,347 పోస్టుల భర్తీ చేస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్ల ప్రహారీ గోడను పూర్తిచేయాలంటే 3వేల కోట్లు అవుతుంది. మనబడి- మనభవిష్యత్తు, ఉపాధి హామీ కింద దశల వారీ చేపడుతాం. డ్రగ్స్ వద్దు బ్రో అనే క్యాంపెయిన్‌ను ఈ ప్రభుత్వం చేపట్టింది. ప్రతి పాఠశాలలో ఈగల్ టీంలు ఏర్పాటు చేస్తున్నాం. అన్ని కాలేజీలకు, పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేస్తున్నాం. పేరెంట్ టీచర్ మీటింగ్లో స్టార్ రేటింగ్ ఆధారంగా మౌళిక సదుపాయాలు, మంచి విద్య అందించడంలో ప్రణాళికలు వేస్తున్నాం. సాయత్రం సభ్యులతో ఓ సమావేశం పెట్టి 117 జీవోతో నిరుపేదలకు విద్యను దూరం చేశారు. గత ప్రభుత్వ నిర్వాకంతో 12 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. దీనికి ఓ ప్రత్యమ్నాయంపై సభ్యులతో చర్చించాలని నిర్ణయించాం. అసంపూర్తిగా ఉన్న పనులన్ని పూర్తిచేస్తాం. 117 జీవోకు ప్రత్యమ్నాయంగా తీసుకువచ్చే జీవో ఆధారంగా సభ్యుల సలహాలతో ముందుకు వెళతాం. నాడు నేడుపై ఆరోపణలు వచ్చాయి, నాణ్యత లేదన్నారు. దీనిపై రిపోర్టు తీసుకుని యాక్షన్ తీసుకుంటాం' అని మంత్రి లోకేశ్ చెప్పారు. 'రంపచోడవరం నియోజకవర్గంలో 80 పాఠశాలల్లో మౌళిక సధుపాయాలకు శాంక్షన్ చేస్తున్నాం. సీసీ టివీలు, లైటింగ్ పాఠశాలల వద్ద ఏర్పాటు చేస్తాం. లెర్నింగ్ ఎక్స్ లెన్స్ ఆఫ్ ఏపీ కింద సీఎస్ఆర్ నిధులు తెచ్చి అభివృద్ధి చేయాలి. డిప్యూటీ సీఎం

ఎలా అయితే సీఎస్ఆర్ ద్వారా అభివృద్ధి చేస్తున్నారో అలా మనం కూడా చేద్దాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి ప్రకటన విడుదల చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో నాల్గవ ప్రశ్న వైసీపీ సభ్యులు అడిగారు. వారికి సమాధానం ఇస్తాను అని డిప్యూటీ స్పీకర్ ను మంత్రి లోకేష్ అభ్యర్థించారు. టీవీలో అయినా సభ్యులు సమాధానం చూసుకుంటారని డిప్యూటీ స్పీకర్ పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ అసెంబ్లీ లో చేసిన వ్యాఖ్యలను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ప్రశంసించారు. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నకు చాలా చక్కగా సమాధానం చెప్పారన్నారు. తన నియోజక వర్గంలో స్కూళ్ల బయట షాపుల సమస్యకు ఎమ్మెల్యేలు అందరూ భాగస్వాములు కావాలని మంత్రి బాగా చెప్పారని అన్నారు.

## మూడు రాజధానులనేది అప్పటి మా విధానం.. బొత్స యూటర్న్!



అమరావతి: మూడు రాజధానులే తమ ప్రభుత్వ విధానమని.. వీటిపైనే ఎన్నికలకెళ్తామంటూ గత ఎన్నికల ముందు గంభీరంగా చెప్పి మట్టికరిచిన వైకాపా.. ఇప్పుడు ఆ విషయంలో పునరాలోచనలో పడింది. అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితం కావడం, ప్రతిపాదిత మూడు రాజధానుల ప్రాంతాల్లోనూ ప్రజలు ఆ పార్టీని తిరస్కరించడంతో తన విధానాలపై వెనక్కి తగ్గింది. మూడు రాజధానులే తమ పార్టీ విధానమని ఇప్పటివరకు గట్టిగా చెప్పిన ఆ పార్టీ నేతలు...

ఇప్పుడు వెనక్కి తగ్గారు. రాజధానిపై తమ విధానాన్ని పునరాలోచించుకుంటామని శాసన మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రకటించారు.

## పోసాని కృష్ణ మురళికి 10 రోజుల రిమాండ్



నరసరావుపేట: సినీ నటుడు పోసాని కృష్ణమురళికి నరసరావుపేట కోర్టు 10 రోజుల రిమాండ్ విధించింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆయనపై తెదేపా నేత కిరణ్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో పోసానిని అదుపులోకి తీసుకున్న పల్నాడు పోలీసులు సోమవారం సాయంత్రం నరసరావుపేట కోర్టులో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం అతడికి మార్చి 13 వరకు రిమాండ్ విధించడంతో గుంటూరు జైలుకు తరలించారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే పోసానిపై 17 కేసులు నమోదయ్యాయి. ఇటీవల అరెస్టయి ప్రస్తుతం రాజంపేట జైలులో ఉన్న పోసానిని అక్కడి ఉన్నతాధికారుల అనుమతితో పల్నాడు జిల్లా నరసరావుపేట పోలీసులకు అప్పగించారు. క్రైమ్ నెంబర్ 142/2024 కింద పోసానిపై నరసరావుపేట టూ టౌన్ పీఎస్‌లో 153, 504, 67 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నరసరావుపేట పోలీసులకు అప్పగించే ముందు పోసానికి వైద్య పరీక్షలు నిర్వహించారు.



2లో..

## కొత్త దంపతులు త్వరగా పిల్లలను కనాలి

జనాభా పెంచడానికి ఇదొక్కటే మార్గం

తమిళనాడు సిఎం స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు

# కృష్ణాజలాల్లో తెలంగాణకు తీరని అన్యాయం



2లో..

కేటాయింపులకు మించి వాడుకుంటున్న ఏపి

తెలంగాణ నికర జలాలకు తీరని అన్యాయం

కృష్ణా బేసిన్ నుంచి నీటి తరలింపు అడ్డుకోవాలి

బనకచర్లకు గోదావరి తరలింపుపై కేంద్రానికి ఫిర్యాదు

గోదావరి ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలి

కేంద్రమంత్రి సిఆర్ పాటిల్తో సిఎం రేవంత్ భేటీ

పలు అంశాలపై వినతిపత్రం సమర్పణ

## సెంటీమీటర్ తవ్వడం చేతకాని రేవంత్..

బీఆర్ఎస్‌పై విమర్శలు చేయడం సిగ్గుచేటు

తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు

విశ్వ ప్రయత్నాలు

ఏ ప్రమాదం జరగ్గకుండా 12 కిలో.మీ తవ్విన చరిత్ర బీఆర్ఎస్‌ది : కేటీఆర్



2లో..



2లో..

## నేటి నుంచి మీనాక్షి సమీక్షలు

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పనితీరుపై మంగళవారం నుంచి గాంధీభవన్‌లో ఏఐసీసీ కొత్త ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సమీక్షలు నిర్వహించనున్నారు. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గ స్థాయిలో పార్టీ పనితీరును తెలుసుకునే లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేస్తున్నారు.



## 8న హామీలు అమలు చేయకపోతే 10వేల మహిళలు 10వేల గ్రామాల్లోకి వెళ్తారు

కోటీమంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని మాటెటుపోయింది..?

మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పాత్ర శూన్యం

బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత

2లో..

# ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రారంభం

### పట్టభద్ర ఎమ్మెల్సీ ఫలితం రెండ్రోజులు పట్టే అవకాశం



**హైదరాబాద్/విజయవాడ:** తెలుగు రాష్ట్రాలు ఏపీ, తెలంగాణలో ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైంది. సోమవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు మొదలుపెట్టారు. అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌ను అధికారులు ఓపెన్ చేశారు. ముందుగా బ్యాలెట్ పేపర్లను కట్టలు కట్టనున్నారు. ఈ ప్రక్రియ దాదాపుగా మధ్యాహ్నం 12 గంటల వరకు జరగగా, అసలు కౌంటింగ్ ప్రక్రియ ఆ తర్వాత మొదలు కానుందని అధికారులు చెప్పారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఫలితాలు సాయంత్రం లోగా వెల్లడి కానున్నాయి. అయితే పట్టభద్రుల ఓట్ల లెక్కింపు ఫలితం రావడానికి మాత్రం 2, 3 రోజుల సమయం పట్టే అవకాశముంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. రెండు రాష్ట్రాల్లో ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఏపీలో 2 గ్రాడ్యుయేట్, ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి.. తెలంగాణలో 2 టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగాయి. ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాల బరిలో 70 మంది అభ్యర్థులు, తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాల బరిలో 90 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. ఈ 6 ఎమ్మెల్సీ స్థానాలకు ఉదయం లెక్కింపు చేపట్టారు. చెల్లుబాటు అయిన ఓట్లలో 50 శాతానికి పైగా ఓట్లు వచ్చిన అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు. కరీంనగర్- మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గం సహా ఉపాధ్యాయ నియోజకవర్గానికి కరీంనగర్‌లోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో.. వరంగల్- ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి నల్గొండలోని వేర్‌హౌసింగ్ గోదాములో కౌంటింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మరోవైపు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు

విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీలో.. ఉభయగోదావరి

జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానిది ఏలూరులోని వట్లూరు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఓట్ల లెక్కింపు గుంటూరు ఏసీ కాలేజీలో కొనసాగుతోంది.

ఉదయం

# కృష్ణా జలాల్లో తెలంగాణకు 70% వాటా



**న్యూఢిల్లీ:** కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక నీటిని తీసుకుంటోందని ఆయన విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని తాము కేంద్రాన్ని కోరామని స్పష్టం చేశారు. నికర జలాలలను సైతం వాడుకోవడం దుర్మార్గమని అన్నారు. గోదావరి వరద జలాలను బనకచర్లకు తరలిస్తామని అంటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయిన సీఎం.. పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మంత్రి ఉత్తమ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పలువురు తెలంగాణ ఎంపీలతోపాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపు, వినియోగంపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ఇటీవల జరిగిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సంఘటనను సైతం మంత్రికి వీరు సోదాహరణగా వివరించారు. ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలియజేశామన్నారు. అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు. అలాగే పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క – సారక్క ప్రాజెక్టులకు.. త్వరగా నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు. గోదావరి జలాలను అనుసంధానం చేసే అంశాన్ని కేంద్ర మంత్రికి వివరించామన్నారు. సమ్మక్క సారక్క, సీతారామ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు ఇంత వరకు జరగలేదని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో తమ ప్రాజెక్టులకు ఎందుకు అభ్యంతరం చెబుతోందంటూ ఏపీపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తమ ప్రాజెక్టులకు, శాశ్వత కేటాయింపులు జరిగిన తర్వాతే నికర జలాలు ఉన్నాయనేది లెక్క తేలుతుందని ఆయన వివరించారు. తెలంగాణలో గోదావరి నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు పూర్తయిన తర్వాత ఇతర ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. కృష్ణా బేసిన్‌లో ఏపీ సర్కార్ ఎక్కువ నీటిని తీసుకుంటోందని, అలా తీసుకోకుండా అడ్డుకోవాలని కేంద్రానికి చెప్పామన్నారు. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్లపై తమ అభ్యంతరం తెలపగా.. తప్పకుండా జోక్యం చేసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారన్నారు. 'తెలంగాణలో గోదావరిపై ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులే జరగలేదు. మాకు కేటాయింపులు జరిగిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలి. కృష్ణా జలాల విషయంలో వచ్చిన సమస్యలే భవిష్యత్‌లో గోదావరి విషయంలో వస్తాయి. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాలను ఉపసంహరించుకోవాలి. అప్పుడే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సీఎం తెలిపారు. 'బనకచర్లపై ఏపీ సర్కార్ ఎలాంటి డీపీఆర్ ఇవ్వలేదని కేంద్రమంత్రి చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేటాయింపుల పెంపుపైనా చర్చించాం. పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులకు కేంద్రాన్ని నిధులు అడిగాం. మొత్తం ఐదు ప్రాజెక్టులకు నిధులు కోరాం. ఉమ్మడి ప్రాజెక్టులపై టెలిమెట్రీలను త్వరగా ఏర్పాటు చేయాలని అడిగాం. టెలిమెట్రీల ఏర్పాటుకు అవసరమైతే ఏపీ వాటా భరిస్తామని చెప్పాం. మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ రిపోర్టు త్వరగా ఇవ్వాలని కోరాం. అలాగైతే మేం చర్యలు చేపడతామని చెప్పాం' అని ఉత్తమ్ మీడియాకు వివరించారు. నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి ఆంధ్రప్రదేశ్ తీసుకు వెళ్తున్న అధిక జలాలను ఆపాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను తాము కోరామన్నారు. కేంద్రం అత్యవసరంగా జోక్యం చేసుకొని ఈ అన్యాయాన్ని ఆపాలని ఆయనకు విజ్ఞప్తి చేశామన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గోదావరిపై ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు తాము అభ్యంతరం చెప్పామని ఆయన స్పష్టం చేశారు. అయితే దీనిపై ఏపీ నుంచి ఎటువంటి నివేదిక రాలేదని.. ఈ అంశంలో తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా ట్రిబ్యునల్ ద్వారా తెలంగాణకు అధిక నీరు ఇచ్చేలా సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు ఆయన చెప్పారు. పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సారక్క, సీతారామ సాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు నిధులు సైతం ఇవ్వాలని తాము అడిగాని వివరించారు. అలాగే కృష్ణా నదిలో శ్రీశైలం, నాగార్జున సాగర్ సహా ఇతర ప్రాజెక్టులలో టెలీ మెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. అవసరమైతే.. టెలిమెట్రీల కోసం తెలంగాణ, ఆంధ్రా వాటా ఖర్చు సైతం తామే భరిస్తామని కేంద్రానికి స్పష్టం చేశామని వివరించారు. తమ ఈ ప్రతిపాదనపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ సానుకూలంగా స్పందించారన్నారు. మరోవైపు ఇండియా ఇన్‌ఫ్రాస్టక్చర్ ఫండ్ నుంచి తెలంగాణకు 50 ఏళ్ల పాటు దీర్ఘకాలిక వడ్డీ లేని రుణం ఇవ్వాలని కోరామన్నారు. అలాగే మేడిగడ్డ, సుందిళ్ల ప్రాజెక్టులపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నుంచి త్వరగా నివేదిక అందేలా ఆదేశించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అయితే తెలంగాణ జల వనరుల విషయంలో కేంద్రం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, తాను.. బలమైన వాదనలు వినిపించామని తెలిపారు. కృష్ణా జలాల వివాదంలో రోజు వారీగా కేంద్రం జోక్యం చేసుకుంటుందని హామీ ఇచ్చిందని చెప్పారు. అదే విధంగా దీర్ఘకాలికంగా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని కోరాన్నారు. తుమ్మిడిహట్టి సమీపంలో గతంలో కాంగ్రెస్ ప్రతిపాదించి పనులు మొదలు పెట్టనున్నామ న్నారు. ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు విషయంలో కూడా కేంద్రంతో చర్చించామన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి భూసేకరణ విషయంలో సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు వివరించారు.

# 8న హామీలు అమలు చేయకపోతే 10వేల మహిళలు 10వేల గ్రామాల్లోకి వెళ్తారు

**హైదరాబాద్:** మహిళలకు ఇచ్చిన హామీల సాధనకై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించామని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న సీఎం రేవంత్ మాటలు ఉత్తవేనని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు రూ.2500 వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఐదేండ్లలో లక్ష కోట్లు ఇస్తామన్న కాంగ్రెస్ హామీ వట్టిదేనని చెప్పారు. జాగృతి మహిళా కార్యకర్తల నుంచి సేకరించిన 10 వేల పోస్టుల కార్డులను సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. హామీల అమలుపై మార్చి 8న ప్రకటన చేయకపోతే 10 వేల మహిళలం 10 వేల గ్రామాల్లోకి వెళ్తామన్నారు. లక్షలాది పోస్టు కార్డులను తయారు చేసి సోనియా గాంధీకి పంపిస్తామని చెప్పారు. మహిళల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదని విమర్శించారు. ఆడబిడ్డల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదన్నారు. సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ మాట్లాడక ముందే మహిళా బిల్లు కోసం తెలంగాణ జాగృతి ఢిల్లీలో ధర్నా చేసిందని గుర్తుచేశారు. మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏమీలేదని చెప్పారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలుకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదని ప్రశ్నించారు. వరంగల్ విమానాశ్రయానికి రాణి రుద్రమాదేవీ పేరు పెట్టాలడి డిమాండ్ చేశారు. ఈ విషయంలో తాము కూడా కేంద్రానికి లేఖ రాస్తామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న సీఎం ప్రకటనకు, ఆయన ప్రారంభించిన పెట్రోల్ పంప్‌కు పోలిక లేదని విమర్శించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాలు కేవలం పదుల సంఖ్యలో మహిళలకు తప్పా పెద్ద ఎత్తున ప్రయోజనం కలిగే అవకాశంలేదన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇచ్చే కార్యక్రమాన్ని మొదలుపెడితే ఎక్కువ మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుందని వెల్లడించారు. 18 ఏండ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు పంపిణీ చేస్తామన్న హామీని అమలు చేయాలన్నారు. మార్చి 8న ఈ పథకాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వడ్డీ లేని రుణాలపై ప్రభుత్వం అందంగా అబద్ధాలు చెబుతున్నదని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను ఎగ్గొట్టిందని విమర్శించారు. వడ్డీ లేని రుణాల పరిమితిని రూ.20 లక్షలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, వడ్డీ రాయితీ బకాయిలు విడుదలతో పాటు రుణ పరిమితిని రూ.20 లక్షలకు పెంచాలన్నారు. భర్త చనిపోయిన మహిళలకు కొత్తగా పెన్షన్ ఇవ్వడం లేదని చెప్పారు. బీఆర్ఎస్ పాలన ఉన్నప్పుడు వస్తున్న పింఛన్లు మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. కొత్తగా పెన్షన్‌దారులను నమోదుచేయడం లేదన్నారు. తక్షణమే పింఛన్ మొత్తాన్ని రూ.4 వేలకు పెంచడంతోపాటు, అభయ హస్తం నిధులను తక్షణమే విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని విమర్శించారు. నేరాల శాతం 20 శాతం పెరిగాయని డీజీపీ వెల్లడించారు. ఆడబిడ్డలకు రక్షణపై ప్రభుత్వం సమీక్షించి ప్రకటన చేయాలన్నారు. కేసీఆర్ కిట్ పంపిణీని నిలిపివేసి కాంగ్రెస్ పార్టీ మానవత్వాన్ని మంటకలిపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంనటే కేసీఆర్ కిట్‌ను కొనసాగించాలని చెప్పారు. మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలను పెంచాలన్నారు. మహిళా కార్మికులను ప్రత్యేకంగా గుర్తించి అవసరమైన సదుపాయాలు కల్పించాలని చెప్పారు. మహిళా కార్మికులకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించాలని డిమాండ్ చేశారు. వెంటనే అంగన్‌వాడీ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ప్రభుత్వం ధాంబికాలు పలుకుతున్నదని విమర్శించారు. కేసీఆర్ హయాంలోనే ఆ పోస్టులను సృష్టించారని గుర్తుచేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఆడపిల్లలకు ఫీజు రియింబర్స్‌మెంట్ చేయడం లేదని, దీంతో తల్లిదండ్రులు వారిని చదువు మానిపిస్తున్నారని తెలిపారు.

# సెంటీమీటర్ తవ్వడం చేతకాని రేవంత్..



హైదరాబాద్: ఎస్ఎల్‌బీసీలో సెంటీమీటర్ సొరంగం తవ్వడం కూడా చేతకాని సీఎం, 12 కిలోమీటర్ల టన్నెల్ పూర్తిచేసిన బీఆర్ఎస్‌పై నిందలు వేయడం సిగ్గుచేటన్నారు. గత 13 నెలలుగా ప్రాజెక్టు పనులను పూర్తిగా పండబెట్టి, తన వైఫల్యాన్ని గత ప్రభుత్వంపైకి నెట్టాలనే నీచానికి దిగడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. కనీస ప్రణాళిక లేకుండా పనులు మొదలుపెట్టి, నాలుగు రోజులు కాకముందే ఎనిమిది మంది అమాయకుల నిండు ప్రాణాలను ఫణంగా పెట్టిన పాపం ముఖ్యమంత్రిదేనని చెప్పారు. మొత్తం సొరంగం 43.94 కిలోమీటర్లయితే, 2005-2014 వరకున్న గత కాంగ్రెస్ సర్కారు హయాంలో తవ్వింది కేవలం 22.89 కిలోమీటర్లే అన్నారు. సొరంగంలో క్లిష్టమైన పరిస్థితులున్నా, ఏ ప్రమాదం జరగకుండా ఏకంగా 12 కిలోమీటర్ల మేర టన్నెల్ పనులు పూర్తి చేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని తెలిపారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్ఎల్‌బీసీ పనులకు రూ.3300 కోట్లు ఖర్చుచేస్తే, బీఆర్ఎస్ పాలనలో రూ.3900 కోట్ల పనులు పూర్తిచేసిన వాస్తవాన్ని దాచే ప్రయత్నంలో ముఖ్యమంత్రి బొక్కబోర్లా పడ్డారని ఎద్దేవాచేశారు. గత కాంగ్రెస్ సర్కారుకన్నా రూ.600 కోట్లు ఎక్కువ ఖర్చుచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లడం ఈ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మూడున్నరేండ్లలోనే 203 కిలోమీటర్ల టన్నెళ్లు తవ్వినా, ఎస్ఎల్‌బీసీ వంటి దారుణ సంఘటన జరిగిన దాఖలా లేవని వెల్లడించారు. రైతులకు నీళ్లిచ్చే ప్రాజెక్టులు కాకుండా.. గల్లీ నుంచి ఢిల్లీదాకా కమీషన్లిచ్చే ప్రాజెక్టులు చేపట్టి వాటిని అర్ధాంతరంగా గాలికి వదిలేసే నీచ చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని విమర్శించారు. చేసిన తప్పును ఒప్పుకోవడం తప్ప ముఖ్యమంత్రి ముందు మరో మార్గం లేదని చెప్పారు. ఈ డ్యామేజ్ డైవర్షన్ కుట్రలు చైతన్యవంతమైన తెలంగాణ గడ్డపై ఎప్పటికీ సాగవని ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు.

# అసమర్థ కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు : మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**పెద్దపల్లి:** అసమర్థ కాంగ్రెస్ పాలనతో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలోని నంది రిజర్వార్‌కు అనుబంధంగా నిర్మిస్తున్న లింక్ కాల్వ పనులు మధ్యలో నిలిచిపోయాయి. దీంతో సోమవారం ధర్మారం, ఎండపల్లి, వెల్గటూరు మండలాలల్లోని కాల్వ చివరి గ్రామాల రైతులు, పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో మూడు సంవత్సరాల క్రితం మల్లాపూర్ నుంచి వెల్గటూరు మండలంలోని చివరి గ్రామాలకు సాగునీటికి శాశ్వత పరిష్కారం అందించడానికి రూ.13 కోట్ల నిధులను మంజూరు చేయించామన్నారు. ఆ నిధులతో నంది రిజర్వాయర్ నుంచి రెండున్నర కిలోమీటర్ల పాటు లింకు కాలువ పనులు ప్రారంభించగా దాదాపు 90 శాతం పూర్తయిందని ఆయన వివరించారు. కానీ మిగతా కేవలం 10 శాతం పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయించడం లేదని విమర్శించారు. ఈ ప్రాంతానికి ప్రాతినిథ్యం వహిస్తున్న ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాల్వ పూర్తి చేయిం చడానికి శ్రద్ధ వహించడం లేదని ఆరోపించారు. లక్ష్మణ్ కుమార్‌కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా లింక్ కాలువ నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన సవాల్ చేశారు. అదేవిధంగా సారంగాపూర్ మండలంలోని రోళ్ల వాగు పనులు పూర్తి చేయాలన్నారు. తనను విమర్శించే నైతికత లక్ష్మణ్ కుమార్‌కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆయన అన్నారు. రైతులకు సాగునీరు ఇవ్వని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు.

# 100 శాతం సీట్లను తెలంగాణ విద్యార్థులకే తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో షాకింగ్ నిర్ణయం

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఈఏపీసెట్‌కు సంబంధించి కన్వీనర్ కోటా సీట్లను నిలిపివేసిన సంగతి తెలిసిందే. దీంతో ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో 100 శాతం సీట్లను రాష్ట్ర విద్యార్థులకే రిజర్వుచేస్తూ జీవో జారీ చేశారు. అయితే తాజాగా ఏపీలో ఈ పరీక్ష సెంటర్లను కూడా రద్దు చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్న హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్‌లో పరీక్ష కేంద్రాలను తొలగిస్తున్నట్లు ప్రకటన జారీ చేసింది. తొలుత ఏపీలోని విజయవాడ, కర్నూలు జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేసింది. అయితే ఏపీ విద్యార్థులు పోటీపడేందుకున్న 15 శాతం స్థానికేతర సీట్లను రాష్ట్ర ప్రభుత్వం తొలగించిన తర్వాత.. పరీక్ష కేంద్రాల రద్దు నిర్ణయం తీసుకుంది. ప్రతీయేట తెలంగాణ, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఇంజనీరింగ్, వ్యవసాయం, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు దాదాపు 55 వేలకుపైగా అప్లికేషన్లు వచ్చేవి. ఏపీ నుంచి 3 వేలకు పైగా దరఖాస్తులు వచ్చేవి. అధిక మొత్తంలో ఏపీ విద్యార్థుల నుంచి రిజిస్ట్రేషన్లు వస్తున్నందున కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరులలో కేంద్రాలతో పరీక్షను నిర్వహిస్తూ వచ్చింది. ఈఏపీసెట్ ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ శనివారం ఉదయం నుంచి ప్రారంభమయ్యాయి. తొలిరోజు మొత్తం 5,010 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఇంజినీరింగ్‌కు 3,116 మంది, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి 1891 మంది, రెండు పరీక్షలకు హాజరయ్యేందుకు ముగ్గురు చొప్పున విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు ఈఏపీసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్‌కుమార్ తెలిపారు. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఏప్రిల్ 4 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశముందని వెల్లడించారు. ఆన్‌లైన్ దరఖాస్తుల సవరణలకు ఏప్రిల్ 6 నుంచి 8 వరకు అవకాశం ఇస్తారు. అభ్యర్థులు రూ.250 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 9వరకు. రూ.500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 14 వరకు, రూ.2,500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 18 వరకు, రూ.5 వేల ఆలస్య రుసుముతో ఏప్రిల్ 24 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఇక వ్యవసాయ, ఫార్మసీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 29, 30 తేదీలలో జరుగుతుంది, ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష మే 2 నుంచి 5 వరకు ఉంటుంది. హాల్ టిక్కెట్లను ఏప్రిల్ 19 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# చంద్రబాబు పాలన టిడిపికా...ప్రజలకా

**లోకేశ్‌ను సిఎం చేసే యత్నంలో బాబు**

**మండిపడ్డ వైకాపా నేత తాటిపర్తి చంద్రశేఖర్**

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం టీడీపీ నేతల కోసం పనిచేస్తారా?.. లేదా ప్రజలందరి కోసం పనిచేస్తారా? అని వైసీపీ అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ప్రశ్నించారు. తన కొడుకును సీఎం చేసుకోవటానికి నారా లోకేష్ నియోజకవర్గానికి నిధులు మళ్లిస్తున్నారన్నారని, ప్రశ్నించిన వైసీపీ నాయకులపై అక్రమ కేసులుపెట్టి జైళ్లకు పంపిస్తున్నారన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కు నిధులు కేటాయింపులు చేయకుండా మంత్రి నిమ్మల మాటలతో సరిపెడుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు కాదు.. విషం చిమ్మే నాయకుడు అన్నట్లుగా చిత్తూరు పర్యటనలో మాట్లాడారని ఎమ్మెల్యే తాటిపర్తి పేర్కొన్నారు. అమరావతిలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ? 'చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు అని టీడీపీ నేతలు డబ్బా కొడతారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు కాదు.. విషం చిమ్మే నాయకుడు అన్నట్లుగా చిత్తూరు పర్యటనలో మాట్లాడారు. ఇంత ద్వేషాన్ని కడుపులో పెట్టుకొని బాబు రాజ్యాంగబద్ధంగా పరిపాలన చేస్తారా?. నేను రాజకీయాలు మాత్రమే చేస్తా.. సుపరిపాలన కాదు అన్నట్లుగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. హోంమంత్రి మేము అనుకుంటే వైసీపీ నేతలు రోడ్ల మీద తిరగలేరు అన్నట్లుగా మాట్లాడుతారు. రాగ ద్వేషాలతో సీఎం, హోంమంత్రి మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి కేవలం టీడీపీ నేతల కోసం పనిచేస్తారా? లేక ప్రజలందరి కోసం పనిచేస్తారా అని ప్రశ్నించారు. 'తన కొడుకును సీఎం చేసుకోవటానికి నారా లోకేష్ నియోజకవర్గానికి సీఎం నిధులు మళ్లిస్తున్నారు. ప్రశ్నించిన వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నారు. గత వైసీపీ హయంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ వైస్ జగన్ పథకాలు అందించారు. ఈ వ్యాఖ్యలపై చంద్రబాబు క్షమాపణ చెప్పాలి.. లేకుంటే రాజీనామా చేయాలి. చంద్రబాబు వ్యాఖ్యలపై గవర్నర్ స్పందించాలి. వెలిగొండ ప్రాజెక్టుపై నిజాలు మాట్లాడే దమ్ము మీకుందా అని అన్నారు.

# ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కూటమికి షాక్

**పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం**

విజయవాడ: తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా కొనసాగుతోంది. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. దాదాపు 11గంటల పాటు నిరంతరాయంగా కొనసాగిన ఓట్ల లెక్కింపులో కూటమి బలపరిచిన ఏపీటీఎఫ్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘువర్మపై ఆయన రెండో ప్రాధాన్యత ఓట్లతో గెలుపొందారు. శ్రీకాకుళం-విజయనగరం-విశాఖ ఎమ్మెల్సీ స్థానంలో ఎనిమిది మందిని ఎలిమినేట్ చేసిన అధికారులు.. విజేతను అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ స్థానంలో మొత్తం 10మంది బరిలో ఉండగా.. ఎనిమిది మందిని ఎలిమినేట్ చేశారు. మూడో స్థానంలో నిలిచిన పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరి ఎలిమినేషన్ ప్రక్రియలో భాగంగా గాదె శ్రీనివాసులు నాయుడు మ్యాజిక్ ఫిగర్‌ను సాధించి విజయం సాధించినట్లు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా కొనసాగుతోంది. కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముందంజలో కొనసాగుతున్నారు. రెండో రౌండ్ ముగిసే సరికి ఆయన 20,746 ఓట్ల మెజార్టీ సాధించారు. మొదటి రౌండ్‌లో కూటమి అభ్యర్థి ఆలపాటికి 17,246 ఓట్లు, రెండో రౌండ్‌లో 17,506 ఓట్లు చొప్పున రాగా.. తన సమీప ప్రత్యర్థి, పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు తొలి రౌండ్‌లో 7,156, రెండో రౌండ్‌లో 6,710 ఓట్లు చొప్పున సాధించారు. రెండు రౌండ్లు ముగిసేసరికి ఆలపాటి రాజాకు 20,746 ఓట్ల మెజార్టీ ఉంది. మొత్తంగా తొమ్మిది రౌండ్‌లలో ఓట్ల లెక్కింపు చేపట్టగా.. ఒక్కో రౌండ్‌లో 28వేల చొప్పున ఓట్లు లెక్కిస్తారు. ఇకపోతే శ్రీకాకుళం-విజయనగరం-విశాఖ ఎమ్మెల్సీ స్థానంలో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో మొత్తం 10మంది బరిలో ఉండగా.. ఏడుగురి ఎలిమినేషన్ పూర్తయింది. పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరి ఎలిమినేషన్ ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటివరకు ఉన్న సమాచారం ప్రకారం.. పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులునాయుడు కు 7,272 ఓట్లు రాగా.. కూటమి అభ్యర్థి రఘువర్మకు దాదాపు 6,900, విజయగౌరికి 5,900 ఓట్లు వచ్చాయి. ఉత్తరాంధ్రలో మొత్తంగా 20,783 ఓట్లకు గాను 19,813 ఓట్లు మాత్రమే చెల్లినవిగా అధికారులు గుర్తించారు. 2.3శాతం ఓట్లు చెల్లనివిగా మిగిలాయి. ఈ స్థానానికి మ్యాజిక్ నంబర్ 10,068 ఓట్లుగా నిర్ణయించారు. పీఆర్టీయూ అభ్యర్థి శ్రీనివాసులు నాయుడు, కూటమి అభ్యర్థి రఘువర్మలలో ఎవరైతే మ్యాజిక్ ఫిగర్ సాధిస్తారో వారిని విజేతగా ప్రకటిస్తారు. రెండో ప్రాధాన్యత ఓట్లు కూడా సరిపోకపోతే.. మూడో ప్రాధాన్యతకు వెళ్లే అవకాశం ఉంటుంది. ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ఏలూరు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రశాంతంగా కొనసాగుతోంది. ఉదయం 11గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించారు. మొత్తంగా 243 పోస్టల్ బ్యాలెట్లకు గాను 201 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు చెల్లగా.. 42 చెల్లనివిగా గుర్తించారు. ఆ తర్వాత జనరల్ బ్యాలెట్ ఓట్లలో చెల్లుబాటైనవి, కానివిగా విడదీస్తున్నారు.

# అయోధ్యపై ఉగ్రకుట్ర భగ్నం చేసిన పోలీసులు

**న్యూఢిల్లీ:** అయోధ్యలోని రామాలయంతోపాటు పలు మతపరమైన సంస్థలపై దాడికి ఉగ్రవాదులు కుట్ర పన్నారు. ఈ కుట్రను గుజరాత్ పోలీసులు భగ్నం చేశారు. గుజరాత్‌కు చెందిన యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ పోలీసులు హర్యానాలోని ఫరీదాబాద్‌లోగల పాలి ఏరియాలో ఒక టెర్రరిస్టును అరెస్టు చేశారు. అతని నుంచి రెండు గ్రెనేడ్‌లు, విప్లవ సాహిత్యం స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర ఏజెన్సీలు, ఫరీదాబాద్ ఎస్‌టీఎఫ్ తో కలిసి సంయుక్తంగా గుజరాత్ ఏటీఎస్ ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు చేపట్టింది. టెర్రరిస్టుల టా÷-గ్గ÷ట్‌లలో అయోధ్య రామమందిరంపై దాడి చేయడం కూడా ఒకటిగా ఉన్నట్టు పోలీస్ వర్గాలు తెలిపాయి. కాగా ఫరిదాబాద్‌లో అరెస్టయిన టెర్రరిస్టు ఉత్తరప్రదేశ్‌కు చెందిన 19 ఏళ్ల అబ్దుల్ రెహ్మాన్‌గా గుర్తించారు. అతని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న గ్రెనేడ్‌లను నిర్వీర్యం చేశారు. రెహ్మా?న్‌కు టెర్రరిస్టు సంస్థలతో ఉన్న సంబంధం, అతని టా÷-గ్గ÷ట్‌కు సంబంధించి మరింత సమాచారం రాబట్టేందుకు పోలీసులు అతడిని గుజరాత్‌కు తరలిస్తు?న్నారు. రెహ్మాన్ అరెస్టుతో భారీ ఉగ్రదాడి కుట్ర భగ్నమైనట్టు పోలీసులు చెబుతున్నారు.

# కొత్త దంపతులు త్వరగా పిల్లలను కనాలి

చెన్నై: లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో జనాభా ప్రాతిపిదికన చేపడితే నష్టపోతామని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తున్నారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే.. రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని ఆయన ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ అంశంపై తాజాగా మరోసారి స్పందించిన స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పునర్విభజనతో నష్టం జరగకుండా ఉండాలంటే కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. నాగపట్నంలోని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ స్టాలిన్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'నవ దంపతులు సంతానం విషయంలో కొంత సమయం తీసుకోవాలని గతంలో నేనే చెప్పా. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయి. నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోన్న వేళ ఇప్పుడలా చెప్పలేను. అంతకుముందు మేం కుటుంబనియంత్రణపై దృష్టిసారించాం. కానీ ఇప్పుడు జనాభా పెంచుకోక తప్పని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డాం. అందుకే నేను కోరుకునేది ఒక్కటే. కొత్తగా పెళ్లయిన దంపతులు త్వరగా పిల్లలను కనండి. వారికి మంచి తమిళ్ పేర్లు పెట్టండి' అని సీఎం రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కొళత్తూర్‌లోని ఓ వివాహ వేడుకలోనూ స్టాలిన్ ఇదేతరహా వ్యాఖ్యలు చేశారు. 'పరిమితంగా పిల్లలను కని సంపదతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టాం. కానీ, దీని కారణంగా రానున్న కాలంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడింది' అని వ్యాఖ్యానించారు. మరోవైపు, ఈ అంశంపై చర్చించేందుకు ఈనెల 5న సీఎం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. ఇందులో పాల్గొనాలంటూ ఎన్నికల సంఘం గుర్తింపుపొందిన రాష్ట్రంలోని 40కు పైగా పార్టీలకు ఆహ్వానం పంపారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన పనులను కేందప్రభుత్వం 2026లో చేపట్టనున్న నేపథ్యంలో జనాభా ఆధారంగా ఇది జరిగితే రాష్ట్రానికి 8 నియోజకవర్గాల వరకు తగ్గుతాయని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# నేటి నుంచి మీనాక్షి సమీక్షలు

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పనితీరుపై మంగళవారం నుంచి గాంధీభవన్‌లో ఏఐసీసీ కొత్త ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సమీక్షలు నిర్వహించనున్నారు. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గ స్థాయిలో పార్టీ పనితీరును తెలుసుకునే లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. మంగళవారం మెదక్, మల్కాజిగిరిబీ బుధవారం కరీంనగర్, ఆదిలాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల స్థాయిలో పార్టీ నేతలందరితో ఆమె సమీక్షించనున్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన జరిగే సమీక్షలకు ఆయా నియోజకవర్గాల పరిధిలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీలు, ఇతర ముఖ్యనేతలందరూ రావాలని పీసీసీ ఇప్పటికే ఆహ్వానాలు పంపింది. ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జిగా నియమితులైన తరవాత మీనాక్షి నిర్వహించబోతున్న తొలి సమీక్ష సమావేశాలు కావడంతో నేతలంతా వీటికి ప్రాధాన్యమిస్తున్నారు. ప్రధానంగా ఎమ్మెల్యేలు ఎన్నుకునే ఎమ్మెల్సీ ఎన్నికలకు నలుగురు అభ్యర్థులను ఈ నెల 10లోగా పార్టీ ప్రకటించాల్సి ఉంది. పెద్దసంఖ్యలో నేతలు టికెట్లు ఆశిస్తున్నారు. వీటి కోసం కొత్త ఇన్‌ఛార్జిని ప్రసన్నం చేసుకునేందుకు, తమ పనితీరును వివరించేందుకు నేతలు సిద్ధమవుతున్నారు. ఇటీవల ఎస్సీ వర్గీకరణకు శాసనసభ ఆమోదం తెలిపినందున ఆ మేరకు ఇకముందు కాంగ్రెస్‌లో పదవుల భర్తీ కూడా ఉంటుందని నేతలు చెబుతున్నారు. ప్రధానంగా మాల, మాదిగ వర్గాల నేతలకు ఎమ్మెల్సీ టికెట్లు, నామినేటెడ్, మంత్రి పదవుల భర్తీలో ఎస్సీ వర్గీకరణ ప్రకారం ప్రాధాన్యమిస్తారని ప్రచారం జరుగుతోంది. తమకు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని రెండు సామాజిక వర్గాల నేతలు పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. వీరిలో ఒక వర్గానికి అవకాశమిస్తే మరో వర్గానికి ప్రభుత్వ సలహాదారు లేదా రాబోయే మంత్రివర్గ విస్తరణలో సర్దుబాటు చేయాలనే డిమాండు వినిపిస్తోంది. ఇక బీసీలకు ఎమ్మెల్సీ టికెట్లలో రెండు ఇవ్వాలని ఈ వర్గాల నేతలు పట్టుబడుతున్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక పూర్తయితే ఏయే వర్గాలకు అవకాశం ఇస్తారనేది తేలుతుంది. మిగిలిన సామాజిక వర్గాలకు నామినేటెడ్, మంత్రివర్గ విస్తరణ, పీసీసీ రాష్ట్ర కార్యవర్గ పదవులు ఇస్తారని తెలుస్తోంది.

ఉదయం
ఎడిటర్: సి. శేఖర్ యం



# రాజకీయ కురువృద్ధుడు చిన్నప్ప నాయుడు మృతి

**రాయచోటి, మార్చి 3: (ఉదయం ప్రతినిధి)**

అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం లోని సంబేపల్లి మండలంలోని అడవి కమ్మ పల్లెకు చెందిన రాజకీయ కురువృద్ధుడు కిలారి చిన్నప్ప నాయుడు( 1 0 2) సోమవారం మృతి చెందారు. శతాధిక వృద్ధుడైనా.నూరు సంవత్సరాలు పైబడిన చిన్నప్ప నాయుడు అందరితోనూ కలుపుగోలుగా రాజకీయాలు చేస్తూ ఉండేవారు. టిడిపి ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీలో ఉంటూ శెట్టిపల్లె గ్రామం,అడవికమ్మ పల్లెలో పార్టీ అభివృద్ధికి పాటుపడ్డారు. చిన్నప్ప నాయుడు ఆదివారం రాత్రి కూడా అందరితోనూ బాగా మాట్లాడారని రాత్రి 9:30 కు నిద్రకు ఉపక్రమించాడని ఒక గంట తరువాత శ్వాస తీసుకోవడం కష్టంగా మారిందని అరగంటలోనే మృతి చెందారని కుటుంబీకులు వివరించారు. చిన్నప్ప నాయుడు మృతి పట్ల మండలంలోని టిడిపి, వైకాపా, బీజేపీ నాయకులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. చిన్నప్ప నాయుడు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అమరావతిలో అసెంబ్లీ సమావేశాలలో బిజీ బిజీగా ఉన్న మంత్రి చిన్నప్ప నాయుడు మృతి విషయం తెలుసుకున్న మంత్రి ఒక ప్రకటనలో వారి



కుటుంబీకులకు తమ సంతాపాన్ని తెలియజేశారు.సోమవారం సంబేపల్లె మండలం,శెట్టిపల్లె గ్రామం అడవికమ్మపల్లెలో టిడిపి సీనియర్ నాయకుడు, రాజకీయ కురువృద్ధుడు, తన అభిమాన స్నేహితుడు కిలారి చిన్నప్ప నాయుడు పార్థివ దేహాన్ని చూసిన మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యా.రు . చిన్నప్ప అంత్యక్రియల్లో పాలకొండరాయుడు పాల్గొని నివాళులర్పించారు వారి కుటుంబీకులను ఓదార్చారు. ఇంతకాలం తనకు చేదోడు వాదోడుగా తను వెన్నంటే నడిచిన చిన్నప్ప నాయుడు మృతి తనను కలిగి విలువలు కలిగిన ఒక రాజకీయ నాయకుడు మృతి చెందడం బాధాకరమని పాలకొండ రాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.అడవికమ్మపల్లె టిడిపి సీనియర్ నాయకుడు, రాజకీయ కురువృద్ధుడు కిలారి చిన్నప్ప నాయుడు మృతి చెందిన విషయం తెలిసి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు గ సోమవారంబౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామార్శించారు..ప్రసాద్ బాబు మాట్లాడుతూ మా తంబి గారైన మాజీ ఎమ్మెల్యే పాలకొండ్రాయుడుకు బాగా ఇష్టమైన నాయకుడు,. స్నేహితుడు, రెండు రోజుల క్రితం కూడా మా నాన్న గారితో కలిసి మాట్లాడి వచ్చారు,తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆయన పార్టీకి విశేష సేవలు అందించారు.గ్రామ అభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారు. చిన్నప్ప నాయుడు లాంటి ఒక మంచి వ్యక్తి ఈ రోజు మన నుండి దూరం కావడం నిజంగా బాధాకరం వారి ఆత్మకు కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రఘాఢ సానుభూతిని తెలియజేసారు.చిన్నప్ప నాయుడు మృతి విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి కూడా ఫోన్ ద్వారా వారి కుటుంబీకులకు సంతాపాన్ని తెలిపారు.



# ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు.

**జీవితంలో బ్రతకాలని ఆశ .....కానీ ఆర్థిక స్థోమత లేదు.నయం కానీ వైద్యం.**

**ఉదయం న్యూస్ చాగలమర్రి**

నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వల్లంకొండు సాయి సుదర్శన్ రావు మానవత్వం చాటుకొని అనాధ గా మారిన యువకుడిని నగళ్లపాడు లోని నిరాశ్రయుల వసతి గృహంలో చోటు కల్పించారు. వల్లంకొండు సాయి సుదర్శన్ మాట్లాడుతూ చాగలమర్రి మండలం కొత్తపల్లె గ్రామానికి చెందిన సంగటి సంజీవ రెడ్డి తన తల్లిని కోల్పోవడంతో అనాదగ మారి ఆరోగ్యం క్షీనించడంతో ఆర్థిక స్థోమత లేక ఆళ్ళగడ్డ బస్టాండ్ సమీపంలో కనిపిస్తే వల్లంకొండు సాయి దయార్ధ హృదయాలతో తనకు చోటు కలిపించాడు.ఎవరైన దాతలు ఆరోగ్యం పరంగా , ఆర్థికంగా సహాయం చేయాలి అనుకున్నవారు ఈ నంబర్ కు ఫోన్ పే చేయగలరని మనవి 9948340319.ప్రస్తుతానికి తనకు అవసరమయ్యే సామగ్రి కూడా ఎవరైన స్పందించి దాత రూపంగా సహాయం చేయాలని ఆయన కోరారు

## మంత్రి లోకేష్ ను కలసిన మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకట రాముడు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ఉమ్మడి జిల్లాల మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను మంత్రాలయం నందు ఆదివారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ తో బత్తిన వెంకటరాముడు మాట్లాడుతూ పత్తికొండ ను స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయాలని,అదేవిధంగా పత్తికొండ నియోజకవర్గానికి హంద్రీనీవా ద్వారా ప్రజలకు త్రాగు మరియు సాగునీరు అందించాలని కోరినట్లు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు తెలియజేశారు.అదేవిధంగా పత్తికొండ నియోజకవర్గానికి కంపెనీలను తీసుకొచ్చి యువతను ఆదుకోవాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించాలని మంత్రి లోకేష్ ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకట రాముడు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పనిచేస్తున్న హోంగార్డులను ఏపీకి బదిలీ చేయండి

**ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కార్యదర్శి షేక్ సుభాని వినతి పత్రం**

**నరసరావుపేట, ఉదయం న్యూస్, మార్చ్ 03**

ఆంధ్రప్రదేశ్ కు చెందిన తెలంగాణలో పనిచేస్తున్నటువంటి హోంగార్డులను ఆంధ్రప్రదేశ్ కు బదిలీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కార్యదర్శి షేక్ సుభాని కోరారు. సోమవారం పల్నాడు కలెక్టర్ కార్యాలయంలో ఆర్డిఓ ఏకా. మురళి కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ కు చెందిన వేలమంది హోంగార్డులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో హోంగార్డులుగా సెలెక్ట్ అయి రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలోనే ఉండి పోవాల్సి వచ్చిందని



వారంతా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలను ఉద్యోగాలను వారి స్థానికతను బట్టి మార్చడం జరిగిందని కానీ హోంగార్డులను మాత్రం మార్చలేదని వారు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన హోంగార్డులు తెలంగాణలో పనిచేస్తుండగా వారి కుటుంబాలు ఇక్కడే ఉండడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొంతమంది హోంగార్డుల పిల్లలు తెలంగాణలోనే చదువుకుంటున్నారని వారు భవిష్యత్తులో స్థానికతను కోల్పోవలసి వస్తుందని వారు ఆందోళన చెందుతున్నారని వారు పేర్కొన్నారు. 11 సంవత్సరాలుగా సొంత రాష్ట్రానికి రావాలని వారు తాపత్రయపడిన రాష్ట్ర ప్రభుత్వం వారిని పట్టించుకోకపోవడం బాధాకరమని, తెలంగాణ ప్రభుత్వం బదిలీలకు అభ్యంతరం లేదని ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని వారు పేర్కొన్నారు. హోంగార్డులకు మద్దతుగా అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాలలో వింత పత్రాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు కే మల్లికార్జున్, రాంబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర ఆలయ రథ చక్రాల నిర్మాణానికి 3 లక్షల రూపాయిలు విరాళం

**ఆలయ.పీఠాధిపతులకు అందచేసిన బి.ఎం కుటుంబ సభ్యులు మణికంఠ మరియు శ్రీ చూడి ఉలిగయ్య ..**

**కౌతాళం ఉదయం న్యూస్**







మండలం పరిధిలో మేలిగనూరు గ్రామం నందు తుంగభద్ర నది తీరాన వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ నూతన రథ చక్రాల నిర్మాణానికి మన కౌతాళం మండల అధ్యక్షులు చూడి ఉలిగయ్య అల్లుడు మరియు సిరుగుప్ప కాంగ్రెస్ ప్రస్తుత ఎంఎల్ఏ బి.ఎం నాగరాజు 3లక్షల రూ ఆలయ పీఠాధిపతులు కు ఎంఎల్ఏ అసెంబ్లీ సమావేశాల్లో ఉన్నందున్న వారి కుటుంబ సభ్యులు బి. ఎం అంబికమ్మ మణికంఠ, మరియు మన సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య అందచేశారు. అనంతరం ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమములో గ్రామ నాయకులు, అర్చకులు బి. ఎం కుటుంబానికి ధన్యవాదాలు తెలియజేశారు.ఉమేష్,పవన్ కుమార్, దేశాయ్ శివ చూడి, కురువ నాగేష్,హనుమంతు, లక్కే గోవిందు, రిషి తదితరులు ఉన్నారు.

## పులికొండ శ్రీ రంగనాథ స్వామి హండి ఆదాయ లెక్కింపు



**పత్తికొండ నూర్ :(ఉదయంన్యూస్)**

పులికొండ శ్రీ రంగనాథ స్వామి హుండీ ఆదాయ 8,62,679 వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి గ్రేడ్ -2 వీరయ్య పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని పులికొండ గ్రామంలో పులికొండ శ్రీ రంగనాథ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పాలేకర్ తుఫాన్ రాజు ఆధ్వర్యంలో శ్రీ భ్రమరాంబిక సేవాసమితి సభ్యులు ఆదాయ హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈవో వీరయ్య మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి దాతలు, గ్రామస్తుల సహకారం ఎంతో అవసరమని అన్నారు. ఈనెల5,6 న స్వామివారి జాతరను పురస్కరించుకొని భక్తాదులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాగలాపురం ఈవో నరసయ్య, గ్రామ పెద్దలు దేవర తిప్పన్న పాండు, యాగంటి రంగస్వామి, చిన్నరంగుడు, అర్చకులు రమేష్, తులసీదాసు, ఆలయ సిబ్బంది చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల సంఘం

## విశ్వసనీయతపై నీలినీడలు !

ఎన్నికల వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారానే ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసుకోగలం. నేటికీ పటిష్ట మైన విధానాలు లేదా, విదులు లేకుండా పోయాయి. ఇసి అండతో బోగస్ ఓట్లు సృష్టించారని ఇటీవల బెంగాల్ సిఎం మమతా బెనర్జీ పదేపదే ఆరోపిస్తున్నారు. అయితే దీనిపై ఇసి కూడా పెద్దగా స్పందించలేదు. పటిష్టమైన ఓటు నమోద్ కార్యక్రమం జరగడం లేదు. ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్లు పక్కాగా ఉంటున్నా, ఓటర్ కార్డు మాత్రం పక్కాగా ఉండడం లేదు. ఇకపోతే ఎన్నికల వ్యవహారంలో ప్రభుత్వం జోక్యం లేదని చెప్పుకుంటున్నా..అది పెద్దగా ప్రభావం చూపే అంశం కాదు. ఎందుకంటే ఎన్నికల కమిషన్ మొత్తం కేంద్రం కనుసన్నల్లోనే సాగుతోంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా, బిజెపి అధికారంలో ఉన్నా అదే జరుగుతోంది. ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషన్ నియామకం చూస్తే విషయం మరోమారు అర్థం చేసుకో వచ్చు. నిజానికి అప్పుడప్పుడూ సుప్రీంకోర్టు జోక్యం ద్వారా మనదేశ ప్రజాస్వామ్యం బలపడుతోంది. నిరంకుశ పాలకుల కబంధ హస్తాల్లోంచి వ్యవస్థలను రక్షించుకునే అవకాశం వస్తోంది. అయితే సుప్రీం తీర్పులను కూడా కాలరాస్తున్నాం. కోర్టులు,ధర్మాసనాలు ఇచ్చే తీర్పులను బేఖాతర్ చేస్తున్నాం. ఎన్నికల సంఘం నియామకాలపై సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం రెండేళ్ల క్రితం ఇచ్చిన ఆదేశాలు మోడీ ప్రభుత్వం పక్కన పెట్టింది. ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించకపోవడం, ఎన్నికలను సజావుగా నిర్వహించక పోవడం వంటి ఆరోపణలను ఇసి ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో సుప్రీం ధర్మాసనం రెండేళ్ల క్రితం ఇచ్చిన తీర్పు మేల్కొలుపు లాంటిది. ఏకపక్షంగా తమ ఇష్టంవచ్చిన వారిని ఎన్నికల కమిషనర్లుగా నియమించడం, వారు మోడీ కనుసన్నల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతోందన్న విమర్శలు ఉన్నాయి.ఈ క్రమంలో ప్రధాన ఎన్నికల కమిషనరు,ఎన్నికల కమిషనర్ల నియామకాలపై సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువ రించింది. ప్రధాన మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్షనేత, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉన్న త్రిసభ్య కమిటీయే ఎన్నికల సంఘంలో నియామకాలను చేపట్టాలని స్పష్టం ఆదేశాలు ఇచ్చింది. అదే విధంగా నిరంకుశంగా వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్న పాలకులకు వార్నింగ్ లాంటిదని అంతా అనుకున్నారు. శక్తివంతమైన తుపాకీ కన్నా ఓటు చాలా శక్తివంత మైనదని ధర్మాసనం తన తీర్పులో పేర్కొన్నారు. బలహీనంగా ఉన్న వ్యక్తిని ఎన్నికల కమిషనర్‌గా నియమించలేరని కూడా ఆనాడు ధర్మాసనం వ్యాఖ్యానించింది. దేశంలోని చట్టసభలకు ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించేందుకు రాజ్యాంగం ద్వారా అధికారం పొందిన ఎన్నికల సంఘం నిష్పక్ష పాతంగా వ్యవహరించాలి. కొన్ని లోపాలు, లొసుగులు వున్నప్పటికీ ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించటంలో ఎన్నికల కమిషన్ విశ్వసనీయతను నిరూపించుకోవాలి. అయితే ఈ తీర్పును మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా కేరళ కేడర్‌కు చెందిన ఐఎఎస్ జ్ఞానేశ్ కుమార్‌ను ప్రభుత్వం నియమించింది. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉండాల్సిన కమిటీని కేంద్రం పట్టించుకోలేదు. దీనిపై మరోమారు సుప్రీంలో కేసు నడుస్తోంది. ఇది తేలాల్సి ఉంది. ఈలోగా రాజీవ్ కుమార్ పదవీకాలం ముగియడంతో ఎంపిక అనివార్యం అయ్యింది. అయితే వ్యవస్థలను భ్రష్టు పట్టించడం అన్నది కాంగ్రెస్ జమానా నుంచే ప్రారంభం అయ్యింది. దేశాన్ని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిన కాంగ్రెస్, తదుపరి పాలకులకు బాటలు వేసింది. అయితే ఇటీవలి కాలంలో ఎన్నికల నిర్వహణలో కమిషన్ వ్యవహరిస్తున్న తీరు పలు ప్రశ్నలకు తావిస్తోంది. బరిలో నిలిచిన అన్ని పార్టీల మధ్య సమతుల్యత పాటిస్తూ ఎన్నికల్లో ధన బలం వినియోగాన్ని నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి సక్రమంగా అమలయ్యేలా
చూడాల్సిన కమిషన్ తన కర్తవ్య నిర్వహణలో విఫలం కావడం క్షంతవ్యం కాదు. సుప్రీం ఆదేశాల మేరకు కమిటీ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమిం చాలన్న ఆదేశాలతో పటిష్ట ఎన్నికల సంఘం నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రాలేదు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న చాగలమర్రి టిడిపి నాయకులు

**ఉదయం న్యూస్ చాగలమర్రి**

చాగలమర్రి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశం కార్యక్రమంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా 2025 26 సంవత్సరం నకు సంబంధించి ఏర్పాటు చేసిన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్లోని అన్ని వర్గాల ప్రజలకు అన్ని రంగాల వారికి అనుకూలంగా రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఏర్పాటు చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నంద్యాల పార్లమెంట్ బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు మాట్లాడుతూ ముందుగా చాగలమర్రి మండల ముస్లిం సోదరులకు రంజాన్ నెల ప్రారంభ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో ప్రస్తుతం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఓబీసీ అన్ని వర్గాల ప్రజలు అన్ని రంగాల వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు ముఖ్యంగా వ్యవసాయం విద్య వైద్య పారిశ్రామిక రంగాలు తోపాటు రాజధాని ప్రజా సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టడం పట్ల చంద్రబాబు గారి పాలన అధ్యక్షత విజన్ అద్దం పట్టేలా కనిపిస్తున్నాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహుడు, వీరం రెడ్డి భాస్కర్ రెడ్డి, పెద్ద లాలయ్య, టైలర్ భాష, చోటు, కింగ్ హుస్సేన్, బాల దస్తగిరి,అబ్దుల్లా, కామిశెట్టి రమేష్, మోహన్, పీరయ్య, రసూల్, కసినేని ఓబులేసు, లక్ష్మణ్ నాయక్,

నాగార్జున, రమణ, సురేంద్ర, మోహన్ కృష్ణ,వినోద్, అశోక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# పాఠశాల అభివృద్ధికి రూ20 వేల విరాళం అందించిన పూర్వ విద్యార్థి సింగతల మహేశ్వర రెడ్డి.




**ఉదయం న్యూస్ రుద్రవరం.**

మండల కేంద్రం రుద్రవరంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో2002 నుంచి 2007 వ సంవత్సరం వరకు చదివిన పూర్వ విద్యార్థి సింగతల మహేశ్వరరెడ్డి తమ తోటి విద్యార్థులతో కలిసి తనవంతుగా పాఠశాల అభివృద్ధికి 20 వేల రూపాయలు విరాళం అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపాఠశాలలో బండపరుపు కోరకు ఈ సహాయం చేసినట్లు ఆయన తెలిపారు. గతంలో కూడా కొందరు పాఠశాలకు విరాళం అందించారని ఈ మొత్తం విరాళంతో పాఠశాలలో ప్రార్థన ఆవరణంలో బండ పరుపు వేయించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇంకా ఎవరైనా సహాయం చేయదలుచుకుంటే పాఠశాలకు వచ్చి తమ వంతుగా విరాళాలు అందజేయాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విధులు నిర్వర్తించాలి:

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్**

కేసుల విచారణ నివేదికలను పటిష్ఠంగా రూపొందించడంలో రైటర్ల పాత్ర కీలకం
రెండవ దశ శిక్షణలో భాగంగా నూతన కానిస్టేబుళ్లకు 15 రోజుల రైటర్ శిక్షణ.

జిల్లాలో వివిద పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న నూతన కానిస్టేబుళ్లకు రెడవ దశ రైటర్స్ శిక్షణలో భాగంగా 15 రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో నమోదు అయిన ప్రతి కేసులలో పిర్యాదు స్వీకరణ, కేసు నమోదు, ఇన్వెస్టిగేషన్,ఛార్జ్ షీట్ వరకు ఏ విధంగా చెయ్యాలి ఏ ఏ అంశాలు క్రోడికరించాలి,నేర స్థలంలో సాక్ష్యాలు ఎలా సేకరించాలి, పంచనామా ఎలా చేయాలి, మొదలగు అంశాలపై శిక్షణా ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ.నేర చేదనలో సాక్షదారాలు సేకరించడం, కేసుల విచారణ నివేదికలను పటిష్ఠంగా రూపొందించడం వల్ల నేర నిరూపణ జరిగి నిందితులకు శిక్షలు పడే విధంగా చేయవచ్చన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నూతన కానిస్టేబుళ్లు వృత్తి నైపుణ్యాలు మెరుగుపర్చుకుంటు విధులు నిర్వర్తించాలన్నారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న నూతన కానిస్టేబుళ్లకు 15 రోజుల రైటర్ శిక్షణలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో కొత్త చట్టాలు, వివిధ నేరస్థలలు సందర్శించిన సమయంలో సాక్షాదారలు ఏ విధముగా సేకరించాలి, శవ పంచనామా ఎలా చేయాలి, నేర స్థలంలో ఏ ఏ వస్తువులు స్వాధీన చేసుకోవాలి,నేర స్థలంలో ఏ ఏ విషయాలు గమనించాలి, సాక్షుల వాంగ్మూలం ఏవిధంగా నమోదు చేయాలి,ఫోరెన్సిక్ లైబరేటరీకి ఎం ఎం పంపించాలి అనే అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఎస్పి వెంట ఇన్స్పెక్టర్ మధుకర్ సిబ్బంది ఉన్నారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు జరుగు 43 కేంద్రాల వద్ద 163 బిఎన్ ఎస్ ఎస్ 2023 సెక్షన్ అమలు:

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



సిద్ధిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ 5-03-2025 నుండి 25-03-2025 వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సిద్దిపేట్ జిల్లాలో వున్న 43, పరీక్ష కేంద్రల వద్ద 163 బిఎన్ ఎస్ ఎస్, 2023 సెక్షన్ విదించనైనది, తేది 5-03-2025 నుండి 25-03-2025 వరకు ఉదయం 7:00 నుండి మధ్యాహ్నం 2:00 గం: వరకు అమల్లో ఉంటుంది. మరియు పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటారని పోలీస్ అధికారులు పరిక్ష సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు, మరియు పోలీస్ స్టేషన్ ల నుండి పరిక్ష పత్రం పరిక్ష కేంద్రానికి వెళ్ళే సమయంలో కానిస్టేబుల్ తప్పనిసరిగా ఎస్కార్ట్ వుండాలని, పరిక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.

విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షా సమయానికే గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కమిషనర్ సూచించారు.

# కార్యకర్తలకు అండగా ఉంటాము

**త్వరలోనే కౌతాళం కి 100 పడకల హాస్పిటల్ ను శాంక్షన్ చేయిస్తాము రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తం రెడ్డిప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హెూ దను కోరుకోవడం జగన్ అవివేకం బిజెపి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ**



**కౌతాళం ఉదయం న్యూస్ :**

రాష్ట్ర అభివృద్ధి ధ్యేయం ఒక కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హెూదా కోరుకోవడం జగన్ అవివేకమని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తం రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం మండల అధ్యక్షుడు వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ

కౌతాళం మండలానికి మండలానికి 100 పడకల హాస్పిటల్ ను అమలు చేయిస్తామని ప్రజలు ఆరోగ్య సమస్యలతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని

ఈ సమస్యలన్నిటిని బిజెపి ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకొని వెళ్ళామని ఆయనను కౌతాళం మండలానికి తీసుకొని వచ్చి వంద పడకల హాస్పిటల్ ను త్వరలోనే అమలు చేయించి నిర్మిస్తామని తెలిపారు.

2014 ఎన్నికల్లో వైసీపీకి ఆంధ్రప్రదేశ్ లో 68 సీట్లు తెలంగాణలో 2 సీట్లు ప్రజలు గెలిపించడం జరిగింది

అప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రధాన ప్రతిపక్ష హెూదాలో ఉండి అసెంబ్లీకి వెళ్లకుండా ప్రజా సమస్యలపై పోరాటం చేయకుండా కాలయాపన చేశారు.

మరియు 2019 ఎన్నికల్లో ప్రజలు 155 సీట్లను వైసిపికి కట్టబెట్టిన అప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని లేని రాష్ట్రంగా మూడు రాజధానులను చేస్తానంటూ కలుబులి మాటలకి పరిమితమయ్యాడని సర్వనాశనం చేశారని. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం

ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు అహర్నిశలు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని.

వైసిపి పార్టీకి అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష హెూదా ఇవ్వాలంటే కనీసం 18 సీట్లను గెలవాలి

11 సీట్లకు పరిమితమైన జగన్మోహన్ రెడ్డికి పార్టీకి ప్రధాన ప్రతిపక్ష హెూదా ఎందుకు ఇస్తారని ప్రశ్నించరు.

జగన్మోహన్ రెడ్డికి ప్రజలు శ్రేయస్సు కంటే పదవులే ముఖ్యం అని

చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హెూదను కోరుకోవడం అవివేకం అని అన్నారు.

గత ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తూ,రాజధాని లేని రాష్ట్రంగా చేశారు మరియు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో శూన్యంగా మారింది.

అందువలన రాష్ట్రంలో బిజెపి జనసేన టిడిపి కూటమి పార్టీలకు ప్రజలు ఇంత గొప్ప విజయాన్ని అందించారు అని బిజెపి రాష్ట్ర నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి కౌతాళం మండల అధ్యక్షులు వెంకన్న మరియు కోసిగి మండల అధ్యక్షులు రాముడు మరియు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం

**ఇబ్బందులు పడుతున్న ఆ ప్రాంతవాసులు**

**కారంపూడి, ఉదయం న్యూస్, మార్చి 03**



: పల్నాడు జిల్లా మండల కేంద్రమైన కారంపూడిలో చెక్ పోస్ట్ సెంటర్లో విద్యుత్ స్తంభానికి ఆదివారం ట్రాక్టర్ ఢీకొనడంతో గత రెండు రోజుల నుండి విద్యుత్ సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రంజాన్ మాసం ప్రారంభం కావడంతో ముస్లిం సోదరులు తాగునీటి అవసరాలకు, ప్రార్థనలకు ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ అధికారులు స్తంభం పడిపోయిన పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. పంచాయతీ పరిధిలో బోరు నీరు కూడా వివిధ ప్రాంతాలకు సరఫరా కాకపోవటంతో ప్రజలు మరింత ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చూడాలని ప్రజల కోరుతున్నారు.

విద్యుత్ శాఖ ఏఈ వివరణ

ఈ విషయంపై విద్యుత్ శాఖ ఏ ఈ రామాంజనేయులను వివరణ కోరగా విద్యుత్ స్తంభాన్ని ఆ ప్రాంతానికి తరలిస్తున్నామని మరమ్మత్తులు చేపడతామని తెలిపారు. త్వరలోనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని ఏఈ రామాంజనేయులు తెలిపారు.

# విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత

**రాయచోటి, మార్చి 3:ఉదయం ప్రతినిధి)**



అన్నమయ్య జిల్లాలోని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు.సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ శాఖ ఆధ్వర్యంలో డిగ్రీ మరియు ఆపై తరగతులు చదువుతున్న ఆరు మంది విభిన్న ప్రతిభావంతులకు కలెక్టర్ చేతుల మీదుగా ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేశారు. అలాగే "జాతీయ దివ్యాంగుల ఆర్థిక మరియు అభివృద్ధి పథకం" ద్వారా టెంట్ హౌస్ వ్యాపారంతో స్వయం ఉపాధి పొందుట కోసం షేక్ జిలానీ అను విభిన్న ప్రతిభావంతుడుకి మంజూరు చేసిన రూ.5 లక్షల రుణం చెక్కును కూడా అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. విభిన్న ప్రతిభావంతుల విద్యాభివృద్ధి కోసం, స్వయం ఉపాధి కోసం మరియు వారి సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఆర్ వి క్రిష్ణ కిషోర్, వారి సిబ్బంది, లబ్దిదారుల తల్లిదండ్రులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.అలాగేమార్చి 03న ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా "పిల్లల చెవి ఇన్ఫెక్షన్ ను ఎలా నయం చేసుకోవచ్చు" అనే విషయంపై గోడపత్రికను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం మార్చి 03న ప్రపంచ వినికిడి దినోత్సవంగా జరుపుకుంటున్నామని, ప్రజలందరిలో వినికిడి పై అవగాహన కల్పించేందుకు ముఖ్యంగా చిన్నపిల్లలలో వచ్చే ఇన్ఫెక్షన్ల గురించి అవగాహన కల్పించేందుకు ఈరోజును జరుపుకుంటున్నామన్నారు. "మారుతున్న మనస్తత్వాలు: అందరికీ చెవి మరియు వినికిడి సంరక్షణను వాస్తవంగా మార్చడానికి ప్రజలందరూ శక్తివంతులు అవ్వాలి" అనే థీమ్ తో ఈ సంవత్సరం ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. పిల్లలలో వచ్చే చెవి ఇన్ఫెక్షన్ ను తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనించాలని, కేవలం ఈ ఎన్ టి వైద్యుని వద్ద మాత్రమే సంప్రదించాలని సూచించారు. సొంత వైద్యం చేయరాదని, ఆకుపసర లేదా నాటు వైద్యుల సలహాలు పాటించరాదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శైలజ, ఆ శాఖ సిబ్బంది, తదితరులు అధికారులు పాల్గొన్నారు.అనంతరంప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు.రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 228 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులులి ఇలా ఉన్నాయి.నందలూరు మండలం సుబ్రహ్మణ్యం, తాను వికలాంగుడినని ఈ మధ్యనే పింఛన్ ఆపేసారని తనకు పింఛన్ వచ్చే విధంగా చేయవలసిందిగా జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. కె.వి పల్లి మండలం మోటుపల్లి వారి గ్రామానికి చెందిన అలివేలు నిరుపేద రాలైన తాను పాఠశాలలో ఆయాగా పనిచేసే దానినని, ఈ మధ్యనే తనను ఆయా పోస్టు నుండి తొలగించారని ఆ పోస్టులో వేరే వాళ్ళని నియమించుకున్నారని తనను మళ్ళీ ఆయాగా నియమించాలని జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, ఎస్ డి సి రమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీధర్

# నరువి హాస్పిటల్ లో కుప్పం రోగికి అత్యంత అరుదైన చికిత్స




**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**

మెదడులో చిట్లి పోయిన రక్త నాళాలతో కోమాలో ఉన్న వ్యక్తికి 8గంటల పాటు చికిత్స చేసి విజయవంతం చేశాంమెడికల్ టీమ్ ను అభినందించిన డాక్టర్ జీవి సంపత్ఆంధ్రప్రదేశ్ లోని కుప్పంకు చెందిన 55ఏళ్ల వ్యక్తికి వేలూరు నరువి ఆసుపత్రిలో అత్యంత అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేయడం భారత దేశంలోనే మొదటి సారి.ఈ సర్జరీలో పాల్గొన్న మెడికల్ టీమ్ ను నరువి ఆసుపత్రి ఛైర్మెన్ డాక్టర్ జీవి సంపత్ అభినందనలు వ్యక్తం చేశారు. చికిత్స పూర్తి చేసుకున్న రోగి పూర్తిగా కోలుకోగా, తన దిన చర్యను రొటీన్ గా కొనసాగిస్తున్నారు.ఈ సర్జరీదాదాపు 8గంటల పాటు చేపట్టారు. అత్యంత ప్రతిభావంతులైన డాక్టర్ల బృందం అత్యంత నాణ్యంగాను, ప్రత్యేక నాయకత్వంలో నిర్వహించారు.దీనిపై నరువి హాస్పిటల్స్ ఛైర్మెన్ డాక్టర్ జీవి సంపత్ విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కుప్పంకు చెందిన రోగి కొద్ది నెలల క్రితం వేలూరులోని నరువి ఆసుపత్రి చేరినట్లు తెలిపారు తల వాచి పోవడంతో పాటు స్పృహ కోల్పోయి ఉన్నట్లు తెలిపారు.అతనిని పరీక్షించిన న్యూరో సర్జన్లు, కార్డియో సర్జన్లు, అనస్తీషియాల బృందం అతని పరిస్థితిపై చర్చించారని అన్నారు. తలలో మెదడు వద్ద నరాలు చిట్లి పోయి ఉండటంతో శస్త్ర చికిత్స చేయాలనే నిర్ణయానికి వచ్చారు. దీనికి గాను న్యూరో సర్జన్ డాక్టర్ పాల్ హెన్రీ నాయకత్వంలో డాక్టర్ భూపేష్ పుగళేంది, డాక్టర్ శివకుమార్, కార్డియో సర్జన్ డాక్టర్ వినాయక్ శుక్ల, డాక్టర్రే జార్జి, అనస్తీషియన్ డాక్టర్ శరవణన్, డాక్టర్ రాజశేఖర్ లతో టీమ్ ఏర్పడింది.ఈ సర్జరీ సమయంలో మెదడుకు వెళ్లే రక్తాన్ని శరీరంలోని హార్ట్-లంగ్ మెషీన్లకు మళ్లించారు. బ్లడ్ క్లాట్ కాకుండా దానికి తగిన ప్రత్యేకమైన మందులను అందజేసినట్లు తెలిపారు. దీంతో శరీరం 18డిగ్రీల ఉష్ణోగ్రతకు తగ్గింది. సాధారణంగా మనిషికి 36డిగ్రీల ఉష్ణోగ్రత అవసరం ఉంటుందని అన్నారు.

శరీరం ఉష్ణోగ్రత తగ్గడం వల్ల మెదడకు రక్షణ కల్పించినట్లు చెప్పారు. మెదడుకు సర్జరీ పూర్తయిన తరువాత శరీరం సాధారణ ఉష్ణోగ్రతకు చేరుకుందని అన్నారు. గుండె పని చేయడం తిరిగి ప్రారంభించిందని చెప్పారు. రక్తం తిరిగి శరీరంలోని అన్ని విభాగాలకు ప్రసరణ కొనసాగించ బడిందన్నారు.కొద్ది రోజుల తరువాత మురళి పూర్తిగా కోలుకున్నాడని సాధారణ జీవనంలోకి వచ్చిన తరువాత డిశ్చార్జి చేసినట్లు తెలిపారు. ఇలాంటి సర్జరీ భారత దేశంలోనే తొలిసారిగా నిర్వహించినట్లు డాక్టర్ సంపత్ తెలిపారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# తప్పులుంటే ఆధారాలతో రండి: చర్చకు సిద్ధం

## పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



తప్పులుంటే ఆధారాలతో రండి చర్చకు సిద్ధం పిసిసి అధ్యక్షుడు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో తప్పులుంటే ఆధారాలతో రావాలని. దానిపై చర్చకు సిద్ధమని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. గతంలో కాంగ్రెస్ హయాంలోనే మెట్రో రైలు పనులు ప్రారంభమయ్యాయని, మెట్రో విస్తరణ కూడా కాంగ్రెస్ హయాంలోనే జరుగుతుందని చెప్పారు. ఏ కులానికి వ్యతిరేకంగా పనిచేయాల్సిన అవసరం కాంగ్రెస్‌కు లేదన్నారు. బీసీలకు న్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీయే మిగిలిన పార్టీలకు ఆ సత్తాలేదని చెప్పారు.

# టి 10 క్రికెట్ లో రాష్ట్రస్థాయి ప్రథమ స్థానం పొందిన మోడల్ స్కూల్ పెబ్బేర్ జట్టు

ఉదయం న్యూస్ వనపర్తి



మూడు రోజులపాటు మేడ్చల్ జిల్లా ఇ.సి.ఐ.ఎల్ లో జరిగినటువంటి %ు% 10 అండర్ 16 క్రికెట్ టోర్నమెంట్ లో ఫైనల్ మ్యాచ్ కామారెడ్డి పై మొదట బ్యాటింగ్ ఎంచుకున్న వనపర్తి జట్టు 10 ఓవర్లలో 108 రన్స్ చేయగా రెండవ ఇన్నింగ్స్ లో కామారెడ్డి 50 రన్స్ కి అల్ అవుట్ కావడం వల్ల 58 పరుగుల తేడాతో వనపర్తి జిల్లా జట్టు ఘన విజయం సాధించింది . తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శ్రీ మామిడి శ్రీధర్ , కోశాధికారి సందీప్ గారి చేతులమీదుగా ట్రోఫీ నగదు బహుమతి 30000 రూపాయలు అందుకోవడం జరిగింది.మోడల్ స్కూల్ ఫిజికల్ డెట్కరెక్టర్ కమలాకర్ , కోచ్ లు మనోహర్ ,శంకర్ మరియు క్రికెట్ జట్టులోని విద్యార్థులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి “కోటి రూపాయలు” మంజూరు చేసిన ప్రభుత్వం


ఉదయం న్యూస్ వనపర్తి



వనపర్తి పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కోటి రూపాయలను మంజూరు చేస్తూ %+ూ ≈ చీూ% 53 ప్రకారం ఉత్తర్వులు జారీ చేసినట్లు శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి తెలిపారు ఈ నిధులతో ఆలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చునని ఎమ్మెల్యే పేర్కొన్నారు

## బాబు టైలరింగ్ ఐడియా అదిరింది.

ఉదయం న్యూస్



ఏపీలో కూటమి అధికారం చేపట్టిన తర్వాత ఈ నెల 8న తొలి మహిళా దినోత్సవం జరుగుతోంది. మహిళల అభ్యున్నతి కోసం నిత్యం ఏదో ఒక కొత్త పథకానికి రూపకల్పన చేస్తున్న టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు%ొ% ఈ దఫా సరిగ్గా ప్రపంచ మహిళా దినోత్సవం నాడే%ొ% వారికి ఓ అదిరిపోయే గిఫ్ట్ ను అందించేందుకు సిద్ధపడ్డారు. ఈ మేరకు ఇప్పటికే చంద్రబాబు నుంచి ఆదేశాలు జారీ కాగా%ొ% దాదాపుగా లక్ష మందికి పైగా మహిళలకు ఈ గిఫ్ట్ ను అందించేందుకు అధికార యంత్రాంగం కార్యరంగాన్ని సిద్ధం చేసింది.మహిళలను ఆర్థికంగా స్వయం సమృద్ధం చేసే దిశగా ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలను చేపట్టిన చంద్రబాబు%ొ% ఈ దఫా టైలరింగ్ లో వారికి శిక్షణ ఇచ్చేందుకు భారీ ప్రణాళికను రచించారు. ఈ నెల 8న ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మొదలు కానున్న ఈ టైలరింగ్ శిక్షణలో ఏకంగా 1,02,832 మంది మహిళలు పాలుపంచుకోనున్నారు. శిక్షణ తర్వాత టైలరింగ్ లో సదరు మహిళలు ఆర్థికార్జనకు అవసరమైన ఇతరత్రా చేయూతను కూడా బాబు సర్కారు అందించనుంది. వెరసి ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని లక్ష మందికి పైగా మహిళలకు లబ్ధి చేకూరనుంది.90 రోజుల పాటు జరగనున్న టైలరింగ్ శిక్షణా కార్యక్రమాలకు బీసీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు (ఈబీఎస్), కాపు సామాజిక వర్గాలకు చెందిన మహిళలు అర్హులుగా ప్రభుత్వం ప్రకటించింది. ఈ శిక్షణకు అవసరమైన నిధులను బీసీ, ఈబీసీ, కాపు కార్పొరేషన్ల ద్వారానే సమకూరుస్తారు. ఇక ఈ శిక్షణ కోసం గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆయా వర్గాలకు చెందిన మహిళలు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటు కానున్న ఈ శిక్షణా కేంద్రాల్లో 70 శాతం హాజరు ఉన్న మహిళలకు మాత్రమే ఉచితంగా కుట్టు మిషన్లను ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

# గాలికుంటు వ్యాధులు రాకుండా ముందస్తు నివారణ చర్యలు

కౌతాళం ఉదయం న్యూస్ :



: రైతుకు ఆసరాగా నిలిచే పాడి, పశు వులు ఎంతో దోహదపడుతుందని వాటికి గాలి కుంటూ వ్యాధులు రాకుండా ప్రబలకుండా ముందస్తు నివారణ చర్య భాగంగా ఫుడ్ అండ్ మౌత్ వ్యాక్సిన్ వేస్తున్నామని పశు వైద్యులు జగదీష్, మహేశ్వరీ పేర్కొన్నారు. సోమవారం కౌతల మండల పరిధిలో వల్లూరు గ్రామంలో ఆవులకు ఎద్దులకు పశువులకు దూడలకుసిబ్బంది గాలి కుంటూ టీకాలు వేశారు.. వారు మాట్లాడుతూ అన్ని గ్రామం లో ఎద్దులకు ఆవులకు పశువులకు గాలుకుంటూ వ్యాధులు రాకుండా నివారణ చర్యలు తీసుకోవడం ఆనందకర విషయమని గాలుకుంటూ వ్యాధులు వచ్చిన పశువులు చాలా హీన స్థితిలో బాధపడుతూ ఉంటాయని నోటిలో పుండ్లు కాళ్లకు గాయాలు అవడం కొన్ని పశువులు చనిపోవడం చాలా బాధాకర విషయమని ఇలాంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యలుగా తీసుకోవడం చాలా మంచి విషయం అని టిడిపి జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు అడిగొప్ప గౌడ్ పేర్కొన్నారు. ఒక ఆవు ఒక ఎకరం తో సమానం అని ఇంట్లో ఆవులు పశువులు ఎద్దులు ఉంటే రైతుకు ఆసరాగా నిలస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మోహమ్మద్. రహీమ్ బాషా..పశు మిత్ర అజయ్ సిబ్బంది కూడా ఉన్నారు

# పచ్చబడ్డ పాలమూరుకు చిరునామా కేసీఆర్

ఉదయం న్యూస్ వనపర్తి




దీని పండిన పంటలు, పండించిన రైతులే సాక్ష్యంరూ.వెయ్యి లేదా రూ.1200 కోట్ల నిధులు ఇచ్చి నాలుగైదు నెలలు పనిచేస్తే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయి రైతాంగానికి సాగునీరు అందుతుందిపాలమూరు రంగారెడ్డి పనులు ఆపి ప్రభుత్వం చోద్యం చూస్తున్నది .. పాలమూరును పూర్తి చేసి నిబద్ధత, చిత్తశుద్ధిని చాటుకోవాలి అబద్దాలు చెప్పడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారింది ప్రభుత్వ సభకు, పార్టీ సభకు తేడా తెలియని వారు మన పాలకులు కావడం దౌర్భాగ్యంకేసీఆర్ ని తిట్టాలి అనుకుంటే పార్టీ సభ పెట్టుకో .. ఎలాగూ తిట్టడానికే కదా సభలు పెట్టేదిచెప్పిందేంటి, చేయాల్సిందేమిటో వదిలేసి వెళ్లిన చోటల్లా అబద్దాలు చెప్పడమే సీఎం రేవంత్ దినచర్యగా మారిందిగత ప్రభుత్వం మీద, కేసీఆర్ మీద అభాండాలు వేయకపోతే రేవంత్ దినం గడవడం లేదుఅధికారంలోకి వచ్చి 15 నెలలు దాటింది. అయినా కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడం మీద, పాలన మీద దృష్టి పెట్టడం లేదుఇందిరాగాంధీ హయాంలో దేశంలో ప్రతి విషయానికి విదేశీహస్తం అని ఆరోపణలు చేసేవారు .. తర్వాత అది హస్యాస్పదంగా మారి పత్రికల్లో కార్టూన్లు వచ్చే పరిస్థితి ఏర్పడిందిదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది అంతిమంగా మహాత్మాగాంధీ నాయకత్వం వహించిన తర్వాతనే .. అందుకే ఆయన జాతిపిత అయ్యాడు .. స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మాగాంధీ ఆరేళ్లు జైలు జీవితం గడిపితే .. జవహర్ లాల్ నెహ్రూ తొమ్మిదిన్నరేళ్లు జైలు జీవితం గడిపారునెహ్రూ ప్రధాని అయిన తర్వాత ఆయన హయాంలో దేశంలోని అనేక అంశాలలో వారి పాత్ర విస్మరించలేనిదిదేశంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న వారు గాంధీ మహాత్ముడు, జవహర్ లాల్ నెహ్రూను ఎంతో చిన్నగా చేసి చూయిస్తున్నారు … స్వాతంత్ర్య ఉద్యమంలో వారి పాత్ర లేదు కాబట్టి తమను తాము పెద్దగా చేసుకోవడానికి గాంధీ, నెహ్రూలను చిన్నగ చేసి చూయిస్తున్నారుతెలంగాణ ఉద్యమంలో పాత్ర లేనివారు, వ్యతిరేక పార్టీలను మోసిన వారు కేసీఆర్ గారిని చిన్నగ చేసి చూపే ప్రయత్నం చేస్తున్నారుతెలంగాణ వచ్చింది కేసీఆర్ వల్లనే అని ఏపీ ప్రజలే చెబుతారు ప్రతి దానికి కేసీఆర్ గారిని నిందిస్తే సమయం వచ్చినప్పుడు వడ్డీతో సహా చెల్లిస్తాంవనపర్తి పర్యటనలో జిల్లాకు కొత్తగా ఒరిగింది ఏమీ లేదు .. వెయ్యి కోట్ల అభివృద్ధి పనులు అని డబ్బా కొట్టుకుంటున్నారు కేసీఆర్ గారి హయాంలో కొత్త జిల్లాలు ఏర్పడ్డాయి .. అక్కడ జరిగిన అభివృద్ధి పనులకే తిరిగి శంకుస్థాపన చేయడం సిగ్గు చేటుగత ముఖ్యమంత్రి కేసీఆర్ వనపర్తికి మెడికల్ కళాశాల మంజూరు చేశారు .. మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రికిశంకుస్థాపన చేశారు .. అవి ఇప్పుడు నిర్మాణంలో వివిధ దశలలో ఉన్నాయి .. వాటికి తిరిగి శంకుస్థాపన చేయడం విడ్డూరంవెనకటికి ఎన్ని లెంకల వ్యవసాయం అంటే 101 అన్నాడట .. ఏది అని అడిగితే మా దొరది 100 నాది ఒకటి అన్నాడటరూ.550 కోట్లతో మెడికల్ కళాశాల మంజూరు చేసింది గత ప్రభుత్వం .. కొత్తగా రహదారులు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శ్రీకారం చుట్టడాన్ని స్వాగతిస్తున్నాంరూ.21 కోట్లతో ఐటీ టవర్ కు కేటీఆర్ శంకుస్థాపన చేస్తే దాని శిలాఫలకం పగలగొట్టి తిరిగి సీఎంతో శంకుస్థాపన చేయడం సమంజసమా ?అసలు ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారు ? నిఘా విభాగం అధికారులు ఏం చేస్తున్నారు ? సీఎంఓ అధికారులు ఏం పనిచేస్తున్నారు ?గత ప్రభుత్వంలో మొదలుపెట్టిన వనపర్తి బైపాస్ రోడ్డు, పెబ్బేరు రోడ్డు పనులను నిలిపివేశారురూ,120 కోట్ల ఎస్ డీ ఎఫ్ పనులను నిలిపివేశారు .. దానికి చెందిన అన్ని సాక్ష్యాలు ఉన్నాయివనపర్తికి తలమానికం అయిన రాజప్రసాదాన్ని రాజు రాజా రామేశ్వర్ రావు ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలకు ఇచ్చి అప్పటి ప్రధాని నెహ్రూ ద్వారా ప్రారంభింపచేశారు .. ఆ తర్వాత అది ప్రభుత్వ కళాశాలగా మారిందిఉమ్మడి రాష్ట్రంలో వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఎంతో ప్రాచుర్యం పొందింది .. అక్కడ చదివిన వారు ప్రపంచ దేశాలలో ఉన్నారుశిథిలావస్థకు చేరిన కళాశాల, కళాశాల వసతిగృహాల నిర్మాణం కోసం కేటీఆర్ తో రూ.22 కోట్లతో శంకుస్థాపన చేశాం వనపర్తికి జేఎన్ టీయూ ఇంజనీరింగ్ కళాశాల వచ్చి మూడేళ్లు అవుతుంది .. మొదటి దశలో ఏడు కోట్ల పనులు చేపట్టాం .. రెండో దశ పనులను ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేసింది దేశంలోనే తొలిసారి బీసీ వ్యవసాయ డిగ్రీ కళాశాలలు కేసీఆర్ ని ఒప్పించి కరీంనగర్, వనపర్తిలో ఏర్పాటు చేశాం .. వ్యవసాయ విశ్వవిద్యాలయ చట్టాలను సవరించి వీటిని ఏర్పాటు చేశాంఅది ఇప్పటికీ అద్దె భవనంలోనే కొనసాగుతుంది .. అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినా దానికి కనీసం భవనం నిర్మించే ప్రయత్నం చేయడం లేదువనపర్తిలో జరిగిన మార్పులు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాతనే అన్న విషయం రేవంత్ రెడ్డికి తెలియదా ? అప్పుడు రేవంత్ తిరిగిన రహదారులు ఎలా ఉన్నాయి ? ఇప్పుడు ఎలా ఉన్నాయి ? వనపర్తిలో నిర్మించిన 3200 డబల్ బెడ్రూం ఇండ్లు నిర్మించింది కనిపించలేదా ? కలెక్టరేట్ భవనం, ఎస్పీ కార్యాలయం, వనపర్తి రహదారుల విస్తరణ, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాల నిర్మాణాలు కనిపించ లేదా డాక్టర్ బాలకిష్టయ్య వనపర్తికి విశేష సేవలు అందించారు .. మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి అక్కడి క్రీడా ప్రాంగణానికి ఆయన పేరు పెట్టడం జరిగింది .. ఆయన ఆసుపత్రి సమీపంలో ఆయన విగ్రహం ఏర్పాటు చేయించారు … తెలంగాణ వచ్చిన తర్వాత జిల్లా ఆసుపత్రిలో డాక్టర్ బాలకిష్టయ్య కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందిఅని అభివృద్ధి పునాదులు వేసింది మేమే .. పనులు చేసింది మేమే .. మీరు కొత్తగా పేరు తెచ్చుకోవాలి అనుకుంటే పనులు చేసి చూయించండికాంగ్రెస్ పార్టీ కక్ష్యపూరిత రాజకీయాలు చేస్తుంది తెలంగాణ అభివృద్ధి ఆకాంక్షతో పనిచేశాం .. అదే ఆలోచనతో పనిచేస్తాంతెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్ తదితరులు.

# మా డబ్బులు మాకు ఇప్పించండి సారో

ఉదయం న్యూస్ చాగలమరి




చాగలమర్రి గ్రామంలో న్యూ బిల్డింగ్స్ నందు స్టేట్ బ్యాంక్ పక్కన ఉన్న జనని మ్యాక్స్ లిమిటెడ్ అనే సంస్థ 2021 లో చాగలమర్రిలో స్థాపించడం జరిగింది. ఇందులో చిన్న చిన్న వ్యాపారస్తులు, బట్టల షాపు వారు, కిరాణా కొట్టు వారు రోజువారీగా వారికితోచిన కాడికి తగినంత జమ చేసుకుంటూ ఉండేవారు. వ్యాపార నిమిత్తం తమకు అవసరమైనప్పుడు లోన్ మాదిరిగా గాని, లేదా వడ్డీ రూపంలో గానీ తాము జమ చేసిన మొత్తాన్ని తమ వ్యాపార నిమిత్తం వినియోగించుకోవచ్చని ఎంతోమంది చాగలమర్రి గ్రామస్తులు మరియు చుట్టుపక్కల పల్లెలలో నివసించేవారు చాలామంది జననీ మ్యాక్స్ నందు డబ్బులు జమ చేయడం జరిగింది. ఆరు నెలల నుంచి తాము జమ చేసిన డబ్బులు వ్యాపారానికి, తమ అవసరానికై తిరిగి ఇవ్వండని

వడ్డీ లేకున్నా కనీసం తాము జమ చేసిన అసలు నగదైనా తమకు ఇప్పించండి అంటూ ఐదు, ఆరు నెలల నుంచి రోజువారీగా ఆఫీసు చుట్టూ తిరుగుతూ ఉన్నా కూడా

ఈరోజు ఇస్తా%శీ%,రేపు ఇస్తామంటూ

ఆఫీస్ సిబ్బంది తమకు విసుగు కలిగించేలా చేస్తున్నారని, జననీ మ్యాక్స్ లిమిటెడ్ సీఈవో వెంకటరమణ గారికి ఫోన్లు చేస్తున్న కూడా ఆయన లిఫ్ట్ చేయడం లేదని, వాట్సాప్ లో మెసేజ్లు పంపుతున్న కూడా ఆయన స్పందించడం లేదని ఖాతాదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇందులో డబ్బులు జమ చేసే ఖాతాదారులు ఒక్కొక్కరికి పదివేల రూపాయల నుంచి లక్ష రూపాయలు వరకు డబ్బులు ఇవ్వాలని జనని వారిని ఎంత వేడుకుంటున్నా తాము జమ చేసిన డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని

ఐదు ఆరు నెలల నుంచి తిరుగుతూ తమకు విసుగు పుడుతుందని చదువుకుంటున్న ఆడపిల్లలకు భవిష్యత్తు కోసం ఇందులో డబ్బులు జమ చేయగా

ఇప్పుడు తమకు జమ చేసిన డబ్బులు ఇవ్వకుండా విసుగు పుట్టిస్తున్నారని ప్రభుత్వ అధికారులు స్పందించి తాము జననీ మ్యాక్స్ లిమిటెడ్ నందు జమ చేసినటువంటి డబ్బులు తిరిగి ఇప్పించాలని, అలాగే భవిష్యత్తులో ఎవరూ కూడా జననీ మ్యాక్స్ లిమిటెడ్ నందు డబ్బులు జమ చేసి తమలాగా మోసపోకూడదని ఖాతాదారులు

తెలియజేయడం జరిగింది.

# ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థుల సమస్యలపై %CMO% కి ఫిర్యాదు

## బంజారా గిరిజన విద్యారి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్



ఉదయం న్యూస్ వనపర్తి

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం రాజపేట వెనకాల ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ నేను %ణజూ% నాకు ఎవ్వరు ఏమి చేయలేరు కలెక్టర్ దృష్టికి పోయిన నాకు వచ్చేదే ఫైలు ప్రిన్సిపాల్ తిరుపతయ్య యాదవ్ గురుకుల పాఠశాలలో కళాశాల లో మురుగుదొడ్లు కడిగిస్తూ విద్యార్థులు తినే స్వీట్లు ల పైన దొంగ బిల్లులు క్రియేట్ చేస్తూ విద్యార్థుల జీవితాలను ఆగం చేస్తున్న ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ తిరుపతయ్య యాదవ్ పై వనపర్తి జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేసిన స్పందించని వనపర్తి జిల్లా కలెక్టర్ గిరిజన బిడ్డలు చదువుకునే హాస్టల్ లో అనేకమైన సమస్యలు ఉన్న స్పందించని జిల్లా యంత్రాంగం గిరిజన బిడ్డలు చదువుకునే విద్యను దూరం చేస్తున్న విద్యార్థులను కనీసం మౌలిక సదుపాయాలు అందించని ప్రిన్సిపాల్ పనిచేసే స్కావెంజర్లను తన సొంత ఇంటి పనుల కోసం స్కావెంజర్లను పనులు చేపించుకుంటూ విద్యార్థులతో బాత్రూంను కడిగిస్తున్న ప్రిన్సిపాల్ తిరుపతయ్య యాదవ్ అనేకసార్లు ఫిర్యాదు చేసిన ఉన్నత అధికారులను సెటిల్మెంట్ చేసుకుంటూ అతనిపైన ఏ తప్పు లేనట్టుగా నిమ్మకు నేర్పినట్టుగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని %జమీూ% గారికి ఫిర్యాదు చేసిన బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్.

## వచ్చేస్తోంది.. బట్టలు ఉతికి ఇస్త్రీ చేసే రోబో

### ప్రపంచాన్ని ఏఐ కుగ్రామంగా మార్చేస్తోంది.

ఉదయం న్యూస్



తాజాగా ఏఐ ఆధారిత రోబోను పరిచయం చేశారు. ఈ రోబోలో ప్రత్యేకత ఏంటి అంటే… ఈ రోబో బట్టలని ఉతికేస్తుందట. ఏఐ అల్గారిథంతో తయారు చేసిన ఈ రోబో ఎలాంటి బట్టల మురికినైనా, చేతితో రుద్ది రుద్ది పోగొడుతుంది. ఉతకడమే కాదు ఈ రోబో బట్టలను ఆరేస్తుంది కూడా. ఆరేసిన బట్టలను మడతపెడుతుంది. ఆర్డర్ ఇస్తే ఇస్త్రీ కూడా చేసేస్తుంది. త్వరలోనే మార్కెట్లోకి వచ్చేస్తుందట ఈ రోబో.

# ముఖ్యమంత్రి బహిరంగ సభ భారీ విజయవంతం

## కృతజ్ఞతలు తెలియజేసిన వనపర్తి MLA మేఘా రెడ్డి

ఉదయం న్యూస్ వనపర్తి



ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రం పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బహిరంగ సభను భారీ ఎత్తున విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారుపెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలకు… కాంగ్రెస్ పార్టీ శ్రేణులకుపార్టీ పెద్దలకుయువకులకుజి దప్పు కళాకారులకు బతుకమ్మలెత్తిన మహిళలకు మండల నాయకులకువనపర్తి పట్టణ నాయకులకు, పెద్దమందడి,ఖిల్లా గణపురం, గోపాల్పేట, రేవల్లి,ఏదుల, పెబ్బేరు, శ్రీరంగాపురం, వనపర్తి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులకు పెద్దలందరికీ,

# ఇప్పటికీ పాత పన్ను విధానంలో అదిరిపోయే బెనిఫిట్స్..

పూర్ణచందర్ మధ్యతరగతి వర్గం, వేతన జీవులకు ఊరట కలిగించేలా ఇటీవల బడ్జెట్‌లో ఆదాయపు పన్నుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటనలు చేసిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా కొత్త పన్ను విధానంలో రూ. 12 లక్షల వరకు టాక్స్ లేదని స్పష్టం చేసింది. వేతన జీవులకు ఈ పరిమితి రూ. 12.75 లక్షల వరకు ఉంటుంది. అయితే ఇప్పటికీ పాత పన్ను విధానంలో చాలా బెనిఫిట్స్ ఉన్నాయి. అవేంటో తెలుసుకుందాం.

2025 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఇటీవల కీలక ప్రకటనలు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో ముఖ్యంగా ఆదాయపు పన్ను విధానానికి సంబంధించి మధ్యతరగతి వర్గానికి అదిరిపోయే శుభవార్త చెప్పిందని చెప్పొచ్చు. పాత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు చేయకుండా.. ఇదే సమయంలో కొత్త పన్ను విధానంలో టాక్స్ రిబేట్ రూ. 12 లక్షలకు పెంచింది. సెక్షన్ 87కింద ఈ టాక్స్ రిబేట్ వర్తిస్తుంది. ఇంకా వేతన జీవులకు అదనంగా రూ. 75 వేలు స్టాండర్డ్ డిడక్షన్ పొందే సదుపాయం ఉంటుంది. అంటే.. వీరు రూ. 12.75 లక్షల వరకు టాక్స్ చెల్లించాల్సిన అవసరం లేదు. ఇదే సమయంలో కొత్త పన్ను విధానంలో శ్లాబుల్ని కూడా సవరించింది. దీని ద్వారా కూడా టాక్స్‌పేయర్లు బెనిఫిట్స్ పొందొచ్చు.



గత కొంత కాలంగా కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోంది. ఇందులో భాగంగానే పాత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు ప్రకటించకుండా.. కొత్త పన్ను విధానంలో ఊరట కల్పిస్తూ.. డిఫాల్ట్ టాక్స్ రెజిమ్‌గా తీసుకొచ్చింది. ఇక 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి దాదాపు 74 శాతం టాక్స్ పేయర్లు కొత్త పన్ను విధానం కిందనే ఐటీ రిటర్న్లు దాఖలు చేశారు. అయితే.. ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చిన మార్పులతో దాదాపు 90 శాతం మంది వరకు కొత్త పన్ను విధానానికే మొగ్గుచూపే అవకాశం ఉంటుందని అంచనా వేశారు సీబీడీటీ ఛైర్‌పర్సన్ రవి అగర్వాల్. అయితే.. ఇప్పటికీ పాత పన్ను విధానం కొందరికి ఆకర్షణీయంగా ఉంటుంది. అందులో ఉన్న బెనిఫిట్స్ ఏంటో చూద్దాం.

రూ. 12 లక్షల వరకు ఆదాయంపై టాక్స్ లేదు కాబట్టి కొత్త పన్ను విధానం ఇక్కడి వరకు ఓకే.. అయితే రూ. 12 లక్షలకుపైబడిన ఆదాయంపై అన్ని శ్లాబుల ప్రకారం టాక్స్ పడుతుంది. ఇక్కడే పాత పన్ను విధానంలో కొన్ని బెనిఫిట్స్ ఉన్నాయి. ఇందులో బోలెడన్నీ టాక్స్ డిడక్షన్స్, ఎగ్జెంప్షన్స్ ఉన్నాయని గుర్తించాలి. ఇక్కడ పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సుకన్య సమృద్ధి యోజన వంటి పలు పథకాల్లో ఇన్వెస్ట్ చేయడం ద్వారా ఆర్థిక సంవత్సరంలో గరిష్ఠంగా రూ. 1.50 లక్షల వరకు టాక్స్ ఆదా చేసుకోవచ్చు. పాత పన్ను విధానంలో హౌస్ రెంట్ అలవెన్స్ కూడా ఆదా చేసుకోవచ్చు. ఇది బేసిక్ శాలరీపై ఆధారపడి ఉంటుంది. బేసిక్ శాలరీలో సగం వరకు హెచ్‌ఆర్‌ఏ కింద పన్ను తగ్గించుకునే వెసులుబాటు ఉంది. ఇంకా రూ. 15 లక్షలకుపైగా ఆదాయం ఉన్నప్పుడు.. పాత పన్ను విధానంలోనే అన్ని టాక్స్ ఎగ్జెంప్షన్స్, డిడక్షన్స్ ఉన్నట్లయితే పన్ను తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడా స్టాండర్డ్ డిడక్షన్ కింద రూ. 50 వేలు పన్ను తగ్గించుకోవచ్చు. హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై గరిష్ఠంగా రూ. 75 వేల వరకుబీ అదే విధంగా హోం లోన్ వడ్డీపై రూ. 2 లక్షల వరకు మినహాయింపు ఉంటుంది. కింద రూ. 50 వేలు సహా ఇలా పెద్ద మొత్తంలో పన్ను వర్తించే ఆదాయం నుంచి తగ్గించుకొని ప్రయోజనం పొందొచ్చు. ఈ డిడక్షన్స్, పెట్టుబడులు ఉన్నవారు.. టాక్స్ తగ్గించుకునేందుకు ఇప్పటికీ పాత పన్ను విధానంవైపే చూస్తున్నారు.

రూ. 12 లక్షల వరకు ఆదాయంపై టాక్స్ లేదు కాబట్టి కొత్త పన్ను విధానం ఇక్కడి వరకు ఓకే.. అయితే రూ. 12 లక్షలకుపైబడిన ఆదాయంపై అన్ని శ్లాబుల ప్రకారం టాక్స్ పడుతుంది. ఇక్కడే పాత పన్ను విధానంలో కొన్ని బెనిఫిట్స్ ఉన్నాయి. ఇందులో బోలెడన్నీ టాక్స్ డిడక్షన్స్, ఎగ్జెంప్షన్స్ ఉన్నాయని గుర్తించాలి.

# సేవింగ్స్ అకౌంట్లపై వడ్డీ రేట్లు పెంపు..



రిజర్వ్ బ్యాంక్ ఇటీవల రెపో రేట్లు తగ్గించిన నేపథ్యంలో.. ఇప్పుడు చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉంది. ఇదే సమయంలో ఇప్పుడు ఒక ప్రముఖ బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్ వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు వెల్లడించింది. ఎంత బ్యాలెన్స్ ఉంటే వడ్డీ ఎలా ఉంటుందనేది మనం ఇప్పుడు తెలుసుకుందాం.

సాధారణంగా బ్యాంకులు.. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై మాత్రమే వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తాయని అంతా అనుకుంటారు. అదే సేవింగ్స్ అకౌంట్లపై వడ్డీ రేట్ల గురించి చాలా మందికి తెలిసుండకపోవచ్చు. అవును.. సేవింగ్స్ అకౌంట్లపై వడ్డీ అంటే.. మీ బ్యాంక్ అకౌంట్లో ఉన్న డబ్బులపైనా బ్యాంకులు వడ్డీ చెల్లిస్తుంటాయి. ఇది మీరు మెయింటెయిన్ చేసే బ్యాంక్ బ్యాలెన్స్‌పై ఆధారపడి ఉంటుందని చెప్పొచ్చు. నెలవారీగా సగటున ఇంత బ్యాలెన్స్ ఉంటే.. ఇంత శాతం అని ఉంటాయి. ఇది అన్ని బ్యాంకుల్లో ఒకేలా ఉండదు. బ్యాంకుల్ని బట్టి వడ్డీ రేట్లు మారుతుంటాయి. ఇప్పుడు ప్రైవేట్ రంగానికి చెందిన ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన.. ఆర్‌బీఎల్ బ్యాంకు శుభవార్త చెప్పింది. సేవింగ్స్ అకౌంట్లలో వడ్డీ రేట్లకు సంబంధించి కీలక మార్పులు ప్రకటించింది. ఇది 2025, ఫిబ్రవరి 15 నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. రివైజ్డ్ వడ్డీ రేట్లను బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొంది.

ఈ బ్యాంకు తాజాగా ఎంపిక చేసిన కొన్ని బ్యాలెన్స్‌లపై వడ్డీ రేట్లను గరిష్ఠంగా 50 బేసిస్ పాయింట్ల వరకు పెంచగా.. ఇదే సమయంలో చిన్న మొత్తాల్లో బ్యాలెన్స్ నిర్వహించే వారికి మాత్రం 25 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీ రేట్లు తగ్గించినట్లు తెలిపింది. అకౌంట్లో రూ. 10 లక్షల నుంచి రూ. 25 లక్షల వరకు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేసే వారికి 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేటు పెరిగింది. అంతకుముందు 6 శాతంగా ఉండగా.. ఇప్పుడు 6.50 శాతం అందుతోంది. ఇక రూ. 50 కోట్ల నుంచి రూ. 75 కోట్ల వరకు వారికి వడ్డీ రేట్లు 75 బేసిస్ పాయింట్ల మేర పెరగ్గా ఇప్పుడు 6 శాతం వడ్డీ అందుతోంది.

రూ. లక్ష వరకు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేసే వారికి అంతకుముందు 3.50 శాతం వడ్డీ అందేది. ఇప్పుడు అది 25 బేసిస్ పాయింట్లు తగ్గి 3.25 శాతానికి చేరింది. రూ. లక్ష నుంచి 5 లక్షల వరకు బ్యాలెన్స్ ఉన్న వారికి ఏకంగా ఒక శాతం వడ్డీ రేటు తగ్గింది. అంతకుముందు ఇది 5.50 శాతంగా ఉండగా.. ఇప్పుడు 4.50 శాతానికి దిగొచ్చింది. రూ. 5-10 లక్షలపై మాత్రం 5.50 శాతంగానే స్థిరంగా ఉంది.

రూ. 10-25 లక్షల బ్యాలెన్స్‌లపై 6 శాతం నుంచి 6.50 శాతానికి పెరిగింది. రూ. 25 లక్షల నుంచి రూ. 3 కోట్ల వరకు బ్యాలెన్స్ నిర్వహిస్తే వారికి 7.50 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది బ్యాంకు. రూ. 5 లక్షల వరకు అకౌంట్లో మెయింటెయిన్ చేసే వారికి మాత్రం వడ్డీ రేటు అంతకుముందుకంటే తగ్గిందని చెప్పొచ్చు.

అకౌంట్లో రూ. 10 లక్షల నుంచి రూ. 25 లక్షల వరకు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేసే వారికి 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేటు పెరిగింది. అంతకుముందు 6 శాతంగా ఉండగా.. ఇప్పుడు 6.50 శాతం అందుతోంది. ఇక రూ. 50 కోట్ల నుంచి రూ. 75 కోట్ల వరకు వారికి వడ్డీ రేట్లు 75 బేసిస్ పాయింట్ల మేర పెరగ్గా ఇప్పుడు 6 శాతం వడ్డీ అందుతోంది.రూ. లక్ష వరకు బ్యాలెన్స్ మెయింటె యిన్ చేసే వారికి అంతకుముందు 3.50 శాతం వడ్డీ అందేది. ఇప్పుడు అది 25 బేసిస్ పాయింట్లు తగ్గి 3.25 శాతానికి చేరింది.

# ఒక్కరోజే 20 శాతం కుప్పకూలిన స్టాక్..

ఒక్కరోజే షేర్ ధర రూ. 73.25 తగ్గింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 5.68 వేల కోట్లుగా ఉంది. ఇక స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 457 కాగా.. కనిష్ట విలువ రూ. 182.05 గా ఉంది. గత 5 రోజుల్లో ఈ స్టాక్ 26 శాతానికిపైగా పడిపోయింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 30 శాతం తగ్గింది. 6 నెలల కాలంలో చూస్తే 20 శాతానికిపైగా పుంజుకుంది. గత ఐదేళ్లలో చూస్తే 1450 శాతం పెరిగింది.

భారత స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. సోమవారం సెషన్లో ఒక దశలో 700 పాయింట్లకుపైగా పడిపోయిన సెన్సెక్స్ ప్రస్తుతం 500 పాయింట్లకుపైగా నష్టాల్లో ఉంది. మార్కెట్లు పడిపోతున్న క్రమంలోనే ఒక స్టాక్ ఏకంగా 20 శాతం పడిపోయింది. దీని గురించి మనం ఇప్పుడు తెలుసుకుందాం.

స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు రిస్క్‌తో కూడుకొని ఉంటాయని చెప్పొచ్చు. ఇక్కడ ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా.. నష్టాలు తప్పవు. క్షణాల్లో పరిస్థితి తారుమారయ్యే పరిస్థితి కూడా ఉంటుంది. అందుకే.. స్టాక్ మార్కెట్లపై పూర్తి అవగాహన ఉన్నప్పుడు మాత్రమే సరైన సమయంలో సరైన స్టాక్ ఎంచుకొని.. ఆర్థిక నిపుణుల సలహాతో పెట్టుబడులు పెట్టాలి. ఇంకా ప్రస్తుతం స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో ఇలా జరుగుతుందని చెప్పొచ్చు. అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ రోజురోజుకూ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్న నేపథ్యంలోనే ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు అస్థిరతకు లోనవుతున్నాయి. ఇప్పుడు సోమవారం రోజు కూడా దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు పతనం అవుతున్నాయి. ఈ వార్త రాసే సమయంలో బొంబాయి స్టాక్ ఎక్స్చేంజి సూచీ సెన్సెక్స్ 500 పాయింట్లకుపైగా నష్టంతో 77,300 మార్కు పైన కదలాడుతోంది. ఇదే సమయంలో నేషనల్ స్టాక్ ఎక్స్చేంజి సూచీ నిఫ్టీ 170 పాయింట్ల పతనంతో 23,400 మార్కు దిగువన ఉంది.



ఇలా మార్కెట్లు భారీగా పడుతున్న క్రమంలోనే కొన్ని స్టాక్స్ లాభాల్లో,, మరికొన్ని స్టాక్స్ నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఇప్పుడు ఒక్కరోజే ఒక్క కారణంతో ఏకంగా 20 శాతం పడిపోయిన స్టాక్ గురించి మనం మాట్లాడుకుందాం. ఇదే తిలక్‌నగర్ ఇండస్ట్రీస్. ఇది ప్రముఖ విస్కీ బ్రాండ్.. మాన్షన్ హౌస్ పేరిట విస్కీ, జిన్, బ్రాండీ తయారీ, మార్కెటింగ్ సహా విక్రయం చేస్తుంటుంది. ఇప్పుడు తన మాన్షన్ హౌస్, సేవాయ్ క్లబ్ బ్రాండ్ పేరును ఇతర సంస్థలు వినియోగిస్తుండటంపై కంపెనీ బాంబే హైకోర్టులో పిటిషన్ వేయగా.. దీనిని న్యాయస్థానం తిరస్కరించింది. దీంతో స్టాక్‌పై భారీగా ఎఫెక్ట్ పడింది. దెబ్బకు 20 శాతం కుప్పకూలిపోయింది.

కిందటి సెషన్లో రూ. 366.45 వద్ద ముగిసిన ఈ స్టాక్ ఇవాళ స్వల్ప నష్టంతో రూ. 351 వద్ద ఓపెన్ అయినప్పటికీ.. కాసేపటికే పతనమైంది. చివరకు 19.99 శాతం నష్టంతో రూ. 293.20 వద్ద స్థిరపడింది. ఒక్కరోజే షేర్ ధర రూ. 73.25 తగ్గింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 5.68 వేల కోట్లుగా ఉంది. ఇక స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ. 457 కాగా.. కనిష్ఠ విలువ రూ. 182.05 గా ఉంది. గత 5 రోజుల్లో ఈ స్టాక్ 26 శాతానికిపైగా పడిపోయింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 30 శాతం తగ్గింది. 6 నెలల కాలంలో చూస్తే 20 శాతానికిపైగా పుంజుకుంది. గత ఐదేళ్లలో చూస్తే 1450 శాతం పెరిగింది. ఏదేమైనా మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. అప్పుడే రిస్క్ లేకుండా లాభాలు అందుకోవచ్చు.

# బ్రిటన్‌లో అక్రమ వలసదారులపై ఉక్కుపాదం, 600 మంది అరెస్ట్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బాటలోనే యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ నడుస్తున్నారు. యూకేలో నివసిస్తున్న 600 మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేసింది. లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏకంగా 3 వేల మందిని అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. అక్రమ వలసలపై తీవ్ర కఠినంగా ఉంటామని యూకే ప్రధాని తేల్చి చెప్పారు. యూకే ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఇప్పటివరకు బ్రిటన్‌లో ఉన్న అక్రమ వలసదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

బ్రిటన్‌లో ఉంటున్న అక్రమ వలసదారులపై.. అక్కడి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. గతేడాది జులైలో బ్రిటన్‌లో లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ప్రధానమంత్రిగా కీర్ స్టార్మర్ బాధ్యతలు చేపట్టారు. అయితే అప్పటి నుంచే బ్రిటన్‌లో అక్రమ వలసలను లేబర్ పార్టీ అడ్డుకుంటూనే ఉంది. గతేడాది జులై నుంచి ఇప్పటివరకు మొత్తం 3 వేల మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు అక్కడి అధికారులు గణాంకాలు విడుదల చేస్తున్నారు. ఇందులో ఒక్క జనవరిలోనే ఏకంగా 600 మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు బ్రిటన్ అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి.





ఇక యూకేలో అక్రమ వలసలపై తాజాగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ స్పందించారు. అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతామని.. బ్రిటన్‌లో ఇక అక్రమ వలసలకు ముగింపు పలకనున్నట్లు తాజాగా ట్విటర్‌లో ఒక పోస్ట్ పెట్టారు. యూకేలో అక్రమ వలసలు పెరిగాయని పేర్కొన్న కీర్ స్టార్మర్.. చాలా మంది అక్రమంగా బ్రిటన్‌లో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి చట్ట వ్యతిరేక వలసలను తాము ప్రోత్సహించమని తేల్చి చెప్పిన యూకే పీఎం.. త్వరలోనే వాటిని ముగిస్తామని స్పష్టం చేశారు. గతేడాది బ్రిటన్‌లో అధికారంలోకి వచ్చిన ఈ లేబర్ పార్టీ.. ప్రధానంగా సరిహద్దు భద్రతపై స్పెషల్ ఫోకస్ పెట్టింది.

ఈ ఏడాది జనవరిలో యూకే ఇమ్మిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు బ్రిటన్ వ్యాప్తంగా వందల మంది అక్రమ కార్మికులను అరెస్టు చేశారని యూకే హోం శాఖ వర్గాలు వెల్లడించాయి. వీరంతా అక్రమంగా బ్రిటన్‌లోకి అడుగుపెట్టినట్లు గుర్తించారు. బార్‌లు, రెస్టారెంట్లు, కార్ వాషింగ్ సెంటర్లు, ఇతర స్టోర్లలో పని చేస్తున్నట్లు బ్రిటన్ అధికారులు గుర్తించారు. దాదాపు 828 ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టిన అధికారులు మొత్తంగా.. 609 మందిని అరెస్ట్ చేసినట్లు యూకే హోంశాఖ గణాంకాలు చెబుతున్నాయి. గతేడాది జులై నుంచి ఇప్పటివరకు దాదాపు 3వేల మందికిపైగా అక్రమ వర్కర్లను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నాయి.

అయితే వివిధ దేశాల నుంచి కొంత మందికి ఉద్యోగాల ఆశ చూపించి.. వారిని కొన్ని క్రిమినల్ గ్యాంగ్‌లు ఎంతో ప్రమాదకరమైన మార్గాల్లో బ్రిటన్‌కు తీసుకువచ్చినట్లు ఇమ్మిగ్రేషన్ అధికారులు చెబుతున్నారు. అందులో కొందరు ఇంగ్లీష్ ఛానల్‌ను ఈదుకుంటూ యూకేలోకి వచ్చినట్లు తాము చేసిన తనిఖీల్లో బయటపడినట్లు చెప్పారు.

అయితే ఈ అక్రమ వలసదారులను వారి వారి దేశాలకు తిరిగి పంపించే విషయంపై త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటామని బ్రిటన్ అధికారులు తెలిపారు. మరోవైపు.. అక్రమ వలసదారుల అడ్డగింత, సరిహద్దు రక్షణ, శరణార్థులకు సంబంధించిన బిల్లుపై బ్రిటన్ పార్లమెంట్‌లో చర్చ జరగనుంది. ఇక.. ఇటీవలె అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ కూడా.. ఆ దేశంలో అక్రమంగా ఉంటున్నవారిని గుర్తించి మరీ.. వారిని వారి స్వదేశాలకు పంపిస్తున్నారు.

# హైకోర్టు కేసులు వాయిదా పడేలా చేస్తున్న కుంభమేళా..

ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు దేశం నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి సైతం అనేక మంది భక్తులు హాజరు అవుతున్నారు. రోజూ కోటి మంది వరకు వస్తూ.. పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. గత వారం రోజులుగా భక్తుల తాకిడి ఎక్కువ కాగా.. ఆ ఎఫెక్ట్ హైకోర్టుపై పడింది. ముఖ్యంగా అలహాబాద్ హైకోర్టులోని కేసులన్నీ అలహాబాద్ హైకోర్టులోని కేసులన్నీ పెండింగ్‌లో పడ్డాయి. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే మహా కుంభమేళా జనవరి 13వ తేదీన ప్రారంభం కాగా.. పెద్ద ఎత్తున భక్తులు అక్కడకు వెళ్తున్నారు. విదేశాల నుంచి సైతం ప్రముఖులు వస్తూ.. త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. ఈక్రమంలోనే ప్రయాగ్ రాజ్ వెళ్లే మార్గాల్లో భారీగా ట్రాఫిక్ జామ్‌లు అవుతున్నాయి. ముఖ్యంగా వారం రోజుల నుంచి అయితే





పెండింగ్‌లో పడేలా చేసింది. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వెళ్తున్నారు. దేశం నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి సైతం భక్తులు పోటెత్తుతుం డగా.. రోడ్లన్నీ స్తంభించిపో యాయి. దాదాపు 60 కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోగా.. భక్తులు అనేక సమస్యలు ఎదుర్కుంటున్నారు. కేవలం కుంభమేళాకు వెళ్లే వాళ్లే కాకుండా సామాన్య ప్రజలు సైతం ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా 200 నుంచి 300 కిలో మీటర్ల మేర ఎక్కడికక్కడ వాహనాలు నిలిచి పోయాయి. 50 కిలో మీటర్లు ప్రయాణించేందుకు 10 నుంచి 12 గంటల సమయం పడుతుంది. 45 రోజుల పాటు సాగే ఈ మహా కుంభమేళా జనవరి 26వ తేదీ వరకు కొనసాగనుంది. అప్పటి వరకు ప్రజలకు ట్రాపిక్ సమస్యలు తప్పేలా లేవు.

అయితే ఈ ట్రాఫిక్ సమస్యల వల్లే ఉత్తర ప్రదేశ్‌లోని అలహాబాద్ హైకోర్టులో కేసులన్నీ గత కొన్ని వారాలుగా పెండింగ్‌లో పడుతున్నాయి. రద్దీ వల్ల పిటిషన్ దారులు, లాయర్లు సమయానికి కోర్టుకు హాజరు కాలేకపోతున్నారు. దీంతో చేసేదేమీ లేక ఆ కేసులను వాయిదా వేస్తున్నారు. ముఖ్యంగా ఈరోజు ఆల్ట్ న్యూస్ జర్నలిస్ట్, ఫ్యాక్ట్ చెకర్ మొహమ్మద్ జుబేర్ ఓ పిటిషన్ వేశారు. ఘజియాబాద్ దస్నా దేవి ఆలయం కేసులో నమోదు అయిన క్రిమనల్ కేసును కొట్టివేయాలంటూ న్యాయస్థానాన్ని విన్నవించారు. ఈ పిటిషన్‌పై ఈరోజు అలహాబాద్ హైకోర్టులో విచారణ జరగాల్సి ఉంది. కానీ కుంభమేళా ట్రాఫిక్ కారణంగా పిటిషనర్లు కోర్టుకు హాజురు కాలేకపోయారు. దీంతో చేసేదేమీ లేక జస్టిస్ సిద్దార్థ్ వర్మ, జస్టిస్ యోగేంద్ర కుమార్ శ్రీవాత్సవ్ కేసును వాయిదా వేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనల వల్ల ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేకపోతున్నట్లు తెలిపారు. ఈ కారణం వల్లే ఇరు పార్టీలకు చందిన వాళ్లు హాజరు కాలేకపోయారని స్పష్టం చేశారు. దీని కారణంగానే జుబేర్‌కు ఫిబ్రవరి 17వ తేదీ వరకు అరెస్టు నుంచి తాత్కాలిక ఉపశమనం లభించింది.

# ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యలు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్, కేజ్రీవాల్ ఓటమికి ప్రధాన కారణం ఏంటి అనేది ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ తాజాగా వెల్లడించారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్ట్ అయి జైలుకు వెళ్లినప్పుడే ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేయాల్సిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బెయిల్‌పై విడుదలైన తర్వాత సీఎం పదవి నుంచి తప్పుకోవడమే ఆయన చేసిన అతి పెద్ద తప్పిదం అని తెలిపారు. కేజ్రీవాల్ రాజీనామానే.. ఆప్‌కు తీవ్ర నష్టాన్ని తీసుకువచ్చిందని ప్రశాంత్ కిషోర్ వెల్లడించారు.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై జన్ సురాజ్ పార్టీ అధినేత, పోల్ స్ట్రాటజిస్ట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఈ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘోరంగా ఓడిపోవడానికి కారణాలు చెప్పారు. అదే సమయంలో ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ పరాజయం వెనుక ఉన్న కారణం కూడా వెల్లడించారు. గతేడాది ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్ట్ అయిన సమయంలోనే ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేసి ఉండాల్సింది అని అభిప్రాయం వ్యక్తం చేశారు. జైలు నుంచి విడుదలైన తర్వాత ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఆయన సీఎం పదవికి రాజీనామా చేయడం.. ఆప్‌కు లాభం కంటే నష్టమే ఎక్కువగా చేసిందని ప్రశాంత్ కిషోర్ చెప్పుకొచ్చారు. బెయిల్ వచ్చిన తర్వాత అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేయడం ఆయన చేసిన అతి పెద్ద తప్పు అని వెల్లడించారు.





ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమికి మొదటి కారణం గత 10 ఏళ్ల పాటు అధికారంలో ఉండగా.. ప్రభుత్వ వ్యతిరేకతనే అని చెప్పారు. ఇక రెండో కారణం అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా అని ప్రశాంత్ కిషోర్ వెల్లడించారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్ట్ అయినపుడు ఆయన పదవి నుంచి తప్పుకుని ఉండాల్సిందని చెప్పారు. అయితే బెయిల్ పొందిన తర్వాత రాజీనామా చేయడం.. ఎన్నికలకు ముందు ఆతిశీని ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టడం పెద్ద వ్యూహాత్మక తప్పిదమే అయ్యిందని వెల్లడించారు.

అంతేకాకుండా ఇటీవలి కాలంలో అరవింద్ కేజ్రీవాల్ రాజకీయ వైఖరి కూడా మారిందని.. దేశంలో ప్రతిపక్ష కూటమిగా ఉన్న ఇండియాపై ఆయన నిర్ణయాలు కూడా ఆప్‌ను కొంత వరకు దెబ్బతీశాయని చెప్పారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమితో కాకుండా ఒంటరిగా పోటీ చేయడంతో అది ఆప్ పనితీరుపై తీవ్ర ప్రభావం చూపించిందని ప్రశాంత్ కిషోర్ వెల్లడించారు. కేజ్రీవాల్ పరిపాలనలోని లోపాలను ఢిల్లీ ప్రజలు ఎత్తి చూపినా ఆప్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. ఢిల్లీలో ఇక ఆప్ తన రాజకీయ ఆధిపత్యాన్ని తిరిగి పొందడం కష్టమేనని చెప్పారు. ఇక చాలా కష్టపడితే కానీ.. అరవింద్ కేజ్రీవాల్‌ను ఢిల్లీ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. దీంతో 15 ఏళ్ల కాంగ్రెస్ పాలన, 12 ఏళ్ల ఆప్ పాలన అనంతరం.. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గడ్డపై కాషాయ పార్టీ జెండా ఎగిరింది. 70 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీకి 48 సీట్లు దక్కగా ఆప్ కేవలం 22 స్థానాలకే పరిమితమై అధికారాన్ని పోగొట్టుకుంది. ఇక ఒక్క స్థానంలో గెలవకుండా వరుసగా మూడోసారి కాంగ్రెస్ పార్టీ సున్నాకే పరిమితం అయింది.

## కోతి చేసిన పనికి శ్రీలంక వ్యాప్తంగా కరెంట్ కట్!

కోతుల గురించి అవి చేసే రచ్చ గురించి దేశ వ్యాప్తంగా ఉన్న ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఊరికే వెళ్తున్న వారిపై విరుచుకు పడుతూ.. రచ్చ చేసే కోతులను చూస్తే ధైర్యంగా ఉండే వాళ్లకంటే భయపడే వాళ్లే ఎక్కువ. అదే ఒకటీ, రెండు కోతులు మాత్రమే ఉంటే పెద్దగా భయపడకుండా ఏ రాయో, కట్టెనో తీసుకుని వెళ్లగొడుతుంటారు. అవి కూడా జనాలు ఎక్కువ ఉంటే జంకుతుంటాయి. కానీ తాజాగా ఓ కోతి మాత్రం దేశ ప్రజలందరినీ ముప్పు తిప్పలు పెట్టింది. అది చేసిన ఓ పని వల్ల శ్రీలంక దేశ వ్యాప్తంగా కరెంట్ బంద్ అయింది.

శ్రీలంకలో ఫిబ్రవరి 9వ తేదీ రోజు అంటే ఆదివారం.. దేశవ్యాప్తంగా కరెంట్ బంద్ అయింది. ఒక్కసారిగా దేశం మొత్తం విద్యుత్ నిలిచిపోవడంతో.. ప్రజలు అంతా తీవ్ర సమస్యలు ఎదుర్కున్నారు. ఆసుపత్రులు, కార్యాలయాల్లో పనులన్నీ నిలిచిపోయాయి. ముఖ్యంగా అత్యవసరం అనుకున్న వాళ్లంతా జనరేటర్లనపైనే ఆధార పడాల్సి వచ్చింది. ఉదయం 11 గంటలకు కరెంట్ పోగా.. రాత్రయినా రాలేదు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో.. సదరు ఆఫీసర్లకు ప్రజలు ఫోన్ల మీద ఫోన్లు చేశారు. అలాగే అనేక మంది సోషల్ మీడియా వేదికగా కరెంటు లేదంటూ పోస్టులు పెట్టడం ప్రారంభించారు.



# సోషల్ మీడియాలో తమిళ తంబీలతో తగ్గేదేలే

ఇప్పుడు ఎక్కడ చూసినా పాన్ ఇండియా సినిమాలే కనిపిస్తున్నాయి. ముఖ్యంగా స్టార్ హీరోలంతా పాన్ ఇండియా సినిమాలే చేస్తున్నారు. కానీ ఒకప్పుడు ఎక్కడ ఏ సినిమా హిట్ అయినా వెంటనే హక్కులు కొనుక్కొని వేరే ఇండస్ట్రీ వాళ్లు రీమేక్ చేసేవారు. అలా కోలీవుడ్-టాలీవుడ్ మధ్య ఎన్నో సినిమాలు రీమేక్ అయ్యాయి. అయితే అప్పటి సినిమాలపై సోషల్ మీడియాలో అప్పుడప్పుడూ ఫ్యాన్ వార్ జరుగుతూ ఉంటుంది. తాజాగా వెంకటేష్ 'ఆడవారి మటలకి అర్థాలే వేరులే' చిత్రంపై కోలీవుడ్ ఫ్యాన్స్ ట్రోల్స్ చేస్తున్నారు.

ఫ్యామిలీ ఆడియన్స్‌లో విపరీతమైన ఫాలోయింగ్ ఉన్న హీరో వెంకటేష్. అప్పుడెప్పుడో వచ్చిన 'ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియారాలు' నుంచి ఇటీవల వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం వరకూ ఆయన చేసిన ఫ్యామిలీ సినిమాల లిస్ట్ చాలా పెద్దది. అయితే ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్‌లో ఆయన చేసిన ప్రతి సినిమా మంచి విజయం సాధించింది. ముఖ్యంగా సెంటిమెంట్ పండించడంలో వెంకటేష్ దిట్ట అన్న విషయం తెలిసిందే.

అసలు 'రాజా' సినిమా క్లైమాక్స్ను ఎన్ని సార్లు చూసినా ఎమోషనల్ కాకుండా ఉండలేం. అంతలా తన నటనతో కట్టిపడేశారు వెంకీ. అలానే వెంకటేష్ కెరీర్‌లో 'ఆడవారి మాటలకి అర్థాలే వేరులే' చిత్రానికి కూడా ప్రత్యేకమైన స్థానం ఉంది. సెల్వ రాఘవన్ తెరకెక్కించిన ఈ చిత్రంలో వెంకీ సరసన త్రిష నటించింది. అప్పట్లో ఈ సినిమా సూపర్ హిట్ అయింది. ఈ చిత్రంలో పాటలు, వెంకటేష్ కామెడీ, అలానే సెంటిమెంట్ సీన్లలో నటన ఎవర్‌గ్రీన్ అనేలా ఉంటాయి.

అయితే 2007లో రిలీజైన ఈ చిత్రాన్ని ఏడాది తర్వాత ధనుష్ తమిళ్‌లో రీమేక్ చేశారు. 'యారాడి నీ మోహిని' పేరుతో వచ్చిన ఈ రీమేక్‌లో నయనతార హీరోయిన్‌గా నటించింది. అక్కడ కూడా ఈ సినిమా సూపర్ హిట్ అయింది. అయితే సోషల్ మీడియాలో తాజాగా కొంతమంది ధనుష్ ఫ్యాన్స్ యారాడి నీ మోహిని సినిమాలో ఎమోషనల్ సీన్లు షేర్ చేస్తూ 'ఒరిజినల్ కంటే బెటర్‌గా ఉంది' అంటూ కామెంట్లు చేస్తున్నారు. అంటే వెంకటేష్ కంటే ధనుష్ బాగా చేశాడని పోస్టులు పెడుతున్నారు.

ఇక ఈ పోస్టులు చూసిన వెంకీ ఫ్యాన్స్, టాలీవుడ్ ఆడియన్స్ ఘాటుగా బదులిస్తున్నారు. ధనుష్ గొప్ప నటుడే కానీ ఎమోషనల్ సీన్ల విషయానికొస్తే వెంకీ దరిదాపుల్లో కూడా ఏ హీరో నిలబడలేడంటూ పోస్టులు పెడుతున్నారు. ఇలా టాలీవుడ్ అంతా వెంకటేష్ వైపు నిల్చుంటే ధనుష్ ఫ్యాన్స్ వాళ్లతో ట్విట్టర్‌లో చిన్న సైజు యుద్ధమే చేస్తున్నారు. ధనుష్ అసురన్ సినిమాని వెంకటేష్ నారప్పగా రీమేక్ చేసి చెడగొట్టారంటూ పోస్టులు పెడుతున్నారు. మరోవైపు సూర్య చేసిన 'కాక కాక' చిత్రాన్ని ఘర్షణగా తీసి పాడు చేశారంటూ ఇష్టమొచ్చినట్లు పోస్టులు చేస్తున్నారు. ఇక వీటికి వెంకీ ఫ్యాన్స్ దీటుగా బదులిస్తున్నారు. నారప్పలో యాక్టింగ్ పరంగా వెంకీ సూపర్‌గా చేశారని.. అలానే కాక కాకలో సూర్య కంటే ఆ పాత్ర ఘర్షణలో వెంకీకే సూట్ అయిందంటూ పోస్టులు చేస్తున్నారు. ఇలా ధనుష్ వెంకీగా మొదలైన ఈ వివాదం.. కోలీవుడ్ టాలీవుడ్‌గా నడుస్తోంది. తమిళ తంబీలకి తగ్గేదేలే అంటూ రిప్లయ్ ఇస్తున్నారు మన ఆడియన్స్.

బాలకృష్ణకి పద్మభూషణ్ అవార్డు రావడంపై ఆయన ఫ్యాన్స్ చాలా ఆనందపడ్డారు. ఇప్పటికే రాజకీయ, సినీ ప్రముఖులు చాలా మంది ఆయనకి శుభాకాంక్షలు కూడా చెప్పారు. ఇక బాలకృష్ణకి అవార్డు రావడంతో ఆయన చెల్లెలు నారా భువనేశ్వరి హైదరాబాద్‌లోని ఫామ్‌హౌస్‌లో తాజాగా ఓ పార్టీ ఇచ్చారు. ఈ సందర్భంగా బాలయ్యని కూర్చోబెట్టి సరదాగా కొన్ని ప్రశ్నలు అడిగి ఆటపట్టించారు పురంధేశ్వరి, భువనేశ్వరి. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కూడా పాల్గొన్నారు. అలానే మ్యూజిక్ డైరెక్టర్ తమన్, డైరెక్టర్లు అనిల్ రావిపూడి, మలినేని గోపీచంద్ కూడా ఈ పార్టీలో కనిపించారు. ఇక మీరు ఇప్పటివరకూ యాక్ట్ చేసిన హీరోయిన్లలో మీకు బాగా నచ్చిన ఒకరి పేరు చెప్పండి అంటూ భువనేశ్వరి అడిగారు. దీనికి బాలయ్య ఏం చెప్పారంటే?

ఈ ప్రశ్నకి సమాధానం చెప్పేందుకు బాలయ్య కాస్త ఇబ్బంది పడ్డారు. ఎవరి పేరు చెప్పినా వాళ్లతో మళ్లీ ఎఫైర్లు ఉన్నాయని అంటారు.. ఎందుకొచ్చింది అంటూ దాటవేశారు బాలయ్య. అయినా సరే నేనేం అనుకోను.. అర్థం చేసుకుంటాను ఒక్క పేరు మాత్రం


# ఇష్టమైన హీరోయిన్ ఎవరు..





చెప్పు అంటూ అన్నయ్యని మళ్లీ ఇరికించారు భువనేశ్వరి. ఇంతలో ఎవరో కింద నుంచి 'వసు' (బాలయ్య భార్య) అంటూ అరిచారు. దీనికి అందరూ నవ్వుతుంటే వాళ్లు చెప్పినంత మాత్రాన వసుంధర పేరు చెప్తానా.. నువ్వు సినిమాలో అనలేదు కదా అయినా ఈ ప్రపంచమే ఒక వేదిక.. అందులో అందరం పాత్రధారులే.. కనుక వసుంధర కూడా నటే." అంటూ బాలకృష్ణ అన్నారు. అయినా కూడా వదలకపోయేసరికి చివరికి తన మనసులో మాట చెప్పారు బాలయ్య. తనకి బాగా ఇష్టమైన హీరోయిన్ విజయశాంతి అంటూ బదులిచ్చారు. అలానే ఇంకో ఇద్దరి పేర్లు కూడా చెప్పాలంటూ అడగ్గా రమ్యకృష్ణ, సిమ్రాన్ అంటూ చెప్పారు బాలయ్య. నిజానికి విజయశాంతి-బాలయ్య కాంబో అప్పట్లో ఓ ఊపు ఊపేసింది. విజయశాంతి-బాలయ్య మధ్య అప్పట్లో రూమర్స్ కూడా గట్టిగానే వచ్చాయి. వీరిద్దరూ కలిసి దాదాపు 17 సినిమాలు చేశారు. కథానాయకుడు, పట్టాభిషేకం, ముద్దుల క్రిష్ణయ్య, దేశోద్ధారకుడు, అపూర్వ సహోదరులు, భార్గవ రాముడు, మువ్వగోపాలుడు, భానుమతి గారి మొగుడు, భలే దొంగ, ముద్దుల మావయ్య.. ఇలా వీళ్ల కాంబోలో వచ్చిన చిత్రాల్లో దాదాపు 90 శాతం సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. టాలీవుడ్‌లోని బ్లాక్ బస్టర్ కాంబోల్లో బాలయ్య-విజయశాంతి జోడీ కూడా ఒకటి.

# 'పుష్ప 2' రీలోడెడ్ వెర్షన్ చూసి ఏడ్చేసిన అల్లు శిరీష్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన సినిమా 'పుష్ప 2: ది రూల్'. మూడేళ్ళ క్రితం వచ్చిన 'పుష్ప: ది రైజ్' చిత్రానికి సీక్వెల్ ఇది. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ డ్రామా బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించింది. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఎన్నో రికార్డులు బ్రేక్ చేసింది.. కలెక్షన్స్ పరంగా సరికొత్త రికార్డులు సృష్టించింది. ఇటీవలే రీలోడెడ్ వెర్షన్ ను ఓటీటీలో రిలీజ్ చేయగా.. ఆడియన్స్ నుంచి అనూహ్య స్పందన లభించింది. అయితే ఈ వెర్షన్ చూసి ఏడ్చేశానని హీరో అల్లు శిరీష్ తెలిపారు.

గతేడాది డిసెంబర్ ఫస్ట్ వీక్ లో 'పుష్ప 2: ది రూల్' సినిమా థియేటర్లలో విడుదలైంది. దీనికి అదనంగా మరో 20 నిమిషాలు ఫుటేజీని జోడించి, సంక్రాంతి తర్వాత రీలోడెడ్ వెర్షన్ ను రిలీజ్ చేసారు. ఈ క్రమంలో మరో 4 నిమిషాలు యాడ్ చేసి నెట్ ఫ్లిక్స్ ఓటీటీ వేదికగా ఈ మధ్యనే స్ట్రీమింగ్ చేసారు. బన్నీ సోదరుడు అల్లు శిరీష్ తాజాగా ఓటీటీలో ఈ సినిమా చూసి, ఇన్స్టాగ్రామ్ లో తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. థియేట్రికల్ వెర్షన్ లో మిస్సయిన లింక్స్ అన్నిటినీ కవర్ చేసారని అన్నారు.

'పుష్ప 2' క్లైమాక్స్ లో పుష్పరాజ్ తన ఇద్దరు స్టెప్ బ్రదర్స్ ని పట్టుకొని ఏడుస్తున్న సన్నివేశాన్ని ఫోటో తీసి అల్లు శిరీష్ ఇన్స్టా స్టోరీలో పంచుకున్నారు. "రీలోడెడ్ వెర్షన్ చాలా హై ఇచ్చింది. సినిమా చివరి వరకూ కన్నీళ్లు వచ్చాయి. థియేట్రికల్ వెర్షన్ లో మిస్ అయిన లింక్స్ అన్నీ ఇక్కడ కవర్ చేయబడ్డాయి" అని పోస్ట్ లో రాసుకొచ్చారు. ఇది ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. 'పుష్ప 2' చిత్రం ముందుగా 3 గంటల 20 నిమిషాల నిడివితో థియేటర్లలోకి వచ్చింది. ఫైనల్ గా ఓటీటీలోకి వచ్చేసరికి ఈ సినిమా రన్ టైం 3 గంటల 40 నిమిషాలు అయింది. ఇటీవల కాలంలో ఇదే అతి పెద్ద తెలుగు సినిమా. 1977లో వచ్చిన 'దాన వీర సూర కర్ణ' చిత్రం ఇప్పటి వరకూ 3 గంటల 46 నిమిషాలతో లాంగెస్ట్ తెలుగు మూవీగా చరిత్రకెక్కింది. ఇప్పుడు 'పుష్ప 2: ది రూల్' రీలోడెడ్ వెర్షన్ రెండో స్థానంలో నిలిచింది. లవకుశ, సువర్ణ సుందరి, పాండవ వనవాసం, పాతాళ భైరవి లాంటి అలనాటి క్లాసిక్ మూవీస్ రన్ కూడా 'పుష్ప 2' కంటే తక్కువే ఉండటం గమనార్హం.

'పుష్ప 2' సినిమాలో అల్లు అర్జున్ సరసన రష్మిక మందన్న హీరోయిన్ గా నటించింది. ఫహాద్ ఫాజిల్, జగపతిబాబు, రావు రమేష్, సునీల్, అనసూయ భరద్వాజ్, జగదీష్, అజయ్, బ్రహ్మాజీ, ఆడుకాలం నరేన్, జగదీశ్, మైమ్ గోపి, శ్రీతేజ్, తారక్ పొన్నప్ప తదితరులు కీలక పాత్రలు పోషించారు. శ్రీలీల స్పెషల్ సాంగ్ లో ఆడిపాడింది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూర్చిన ఈ చిత్రానికి క్యూబా సినిమాటోగ్రఫీ నిర్వహించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై నవీన్ ఎర్నేని, వై.రవి శంకర్ భారీ బడ్జెట్ తో నిర్మించారు. బాక్సాఫీస్ దగ్గర రూ.1800 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది.

టాలీవుడ్ లో క్యారక్టర్ ఆర్టిస్టుగా కెరీర్ ప్రారంభించి, హీరోగా నిలదొక్కున్న వారిలో సిద్ధూ జొన్నలగడ్డ ఒకరు. 'గుంటూరు టాకీస్' సినిమాతో జనాల దృష్టిలో పడిన సిద్ధూ.. ఆ తర్వాత సురేశ్ ప్రొడక్షన్స్ లో 'కృష్ణ అండ్ హిజ్ లీలా' అనే మూవీ చేసాడు. డైరెక్ట్ ఓటీటీలో విడుదలైన ఈ సినిమా యూత్ ఆడియన్స్ కి బాగా నచ్చేసింది. అయితే ఓటీటీలో వచ్చిన ఐదేళ్లకు ఇప్పుడు ఈ చిత్రాన్ని థియేటర్లలోకి తీసుకురావడానికి నిర్మాత రానా దగ్గుబాటి ప్లాన్ చేసారు.

'డీజే టిల్లు' సినిమాతో తెలుగు ఇండస్ట్రీలో క్రేజీ హీరోగా మారిపోయాడు సిద్ధూ జొన్నలగడ్డ. 'టిల్లు స్క్వేర్' చిత్రంతో 100 కోట్ల మైల్ స్టోన్ క్లబ్ లో చేరిపోయాడు. ప్రస్తుతం పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ లో నటిస్తున్నారు. అయితే కెరీర్ స్టార్టింగ్ లో అతను హీరోగా నటించిన చిత్రాల్లో 'కృష్ణ అండ్ హిజ్ లీలా' ఒకటి. దగ్గుబాటి రానా సమర్పణలో రూపొందిన ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్.. 2020 కోవిడ్ పాండమిక్ టైంలో డైరెక్ట్ ఓటీటీలో రిలీజయింది. అయితే దాదాపు ఐదేళ్ల తర్వాత ఇప్పుడు ఈ చిత్రాన్ని టైటిల్ చేంజ్ చేసి థియేటర్లలో విడుదల చేయబోతున్నారు.

'క్షణం' ఫేమ్ రవికాంత్ పేరేపు దర్శకత్వంలో 'కృష్ణ అండ్ హిజ్ లీలా' సినిమా తెరకెక్కింది. ఇందులో సిద్ధూ జొన్నలగడ్డ సరసన శ్రద్ధా శ్రీనాథ్, సీరత్ కపూర్, షాలిని వడ్నికట్టి వంటి ముగ్గురు అందాల భామలు హీరోయిన్లుగా నటించారు. సురేష్ ప్రొడక్షన్స్, వయాకామ్ 18 స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. థియేటర్లలో రిలీజ్ చెయ్యాలనే ఉద్దేశ్యంతోనే ఈ సినిమా తీశారు కానీ, కరోనా కారణంగా నేరుగా డిజిటల్ ప్లాట్ ఫామ్ లో విడుదల చేయాల్సి వచ్చింది. నెట్ ఫ్లిక్స్ ఓటీటీ వేదికగా 2020 జూన్ 25వ తేదీ నుంచి స్ట్రీమింగ్ చేయబడింది. ఆ తర్వాత ఆహా ఓటీటీలోకి వచ్చింది. దీనికి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది.

# టైటిల్ మార్చేసి రిలీజ్ చేస్తున్న సిద్ధూ జొన్నలగడ్డ

'డీజే టిల్లు'తో సిద్ధూ యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఏర్పడటంతో, ఆడియన్స్ అతని పాత సినిమాలను ఓటీటీలో చూడటం ప్రారంభించారు. వాటిల్లో 'కృష్ణ అండ్ హిజ్ లీలా' మూవీ విపరీతంగా ఆకట్టుకుంది. ఇలాంటి డిఫరెంట్ రోమ్ కామ్ ని బిగ్ స్క్రీన్ మీద ఎక్స్పీరియన్స్ చేయాలని సినీ ప్రియులు తరచుగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇన్నాళ్లకు సినిమాని థియేట్రికల్ రిలీజ్ కు రెడీ చేసారు. 'ఇట్స్ కాంప్లికేటెడ్' అనే పేరుతో వాలెంటైన్స్ డే స్పెషల్ గా ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. "టైటిల్ ఎందుకు మార్చామో అడగకండి. 'ఇట్స్ కాంప్లికేటెడ్' అంతే! ఊహించని డ్రామాతో ఫైనల్ గా ఈ ఫిబ్రవరి 14న థియేటర్లలో విడుదల అవుతుంది. మీ ప్రియమైన వారిలో ఒకరు లేదా ఇద్దరితో కలిసి సినిమా చూడండి" అని రానా ట్విట్టర్ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా ఓ స్పెషల్ అనౌన్స్ మెంట్ వీడియోని షేర్ చేసారు. రానా, సిద్ధూ జొన్నలగడ్డ, రవికాంత్.. ఫన్నీ సంభాషణతో కూడిన ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో తనతో మరో సినిమా చేయమని రవికాంత్ అడగ్గా.. రానా దగ్గుబాటి నిర్మాతగా ఉంటే తాను చేయనని సిద్ధూ చెబుతాడు. రానా సినిమాని థియేటర్లలో రిలీజ్ చేయడని, ఇంగ్లీష్ పండుగైన వాలెంటైన్స్ డేకి 'ఇట్స్ కాంప్లికేటెడ్' చిత్రాన్ని విడుదల చేస్తే అప్పుడు తన బ్యానర్ లో మరో మూవీ చేస్తానని అంటాడు. థియేట్రికల్ రిలీజ్ చేయడమే కాదు, 'స్టార్ బాయ్' అనే ట్యాగ్ కూడా వేస్తానని రానా చెబుతాడు. అలా అయితే హీరోయిన్లతో కలిసి మూవీ ప్రమోషన్స్ చేయడానికి కూడా రెడీ అని సిద్ధూ బదులిస్తాడు. రెండు ఓటీటీలలో స్ట్రీమింగ్ చేయడం ఇల్లీగల్ అని, పాత టైటిల్ అసలు తమకు గుర్తే లేదంటూ సరదాగా సాగిన ఈ వీడియో ఆకట్టుకుంటోంది. యూత్ ఆడియన్స్ టార్గెట్ గా, పేరు మార్చుకొని మరీ వస్తోన్న 'కృష్ణ అండ్ హిజ్ లీలా' సినిమాకి ఎలాంటి ఆదరణ లభిస్తుందో చూడాలి.



# గోవాలో టాలీవుడ్ నిర్మాత ఆత్మహత్య..



టాలీవుడ్ నిర్మాత కృష్ణ ప్రసాద్ గోవాలో ఆత్మ హత్య చేసుకున్న ఘటన అందరినీ కదిలిస్తోంది. డ్రగ్స్ కేసు లోనూ ఇతగాడు ఇది వరకు అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ఇతను గోవాలో ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మీద సుప్రిత స్పందించింది. చనిపోయిన వ్యక్తిని తల్చుకుని కన్నీరు మున్నీరు అవుతోంది. ఈమేరకు సుప్రిత వేసిన పోస్ట్ అందరినీ కదిలిస్తోంది.

టాలీవుడ్ నిర్మాత కృష్ణ ప్రసాద్ ఆత్మహత్య చేసుకున్నారనే వార్త ఒక్కసారిగా వైరల్ అవుతోంది. గోవాలో నిర్మాత కృష్ణ ప్రసాద్ సూసైడ్ చేసుకున్నాడని మీడియాలోనూ వార్తలు వస్తున్నాయి. ఇది వరకు డ్రగ్స్ కేసులోనూ అరెస్ట్ అయ్యాడని అంటున్నారు. ఇక కృష్ణ ప్రసాద్ గురించి ఇతర వివరాలు ఎవ్వరికీ అంతగా తెలియడం లేదు. అసలు ఇంతకీ ఇతను ఏ సినిమాలు చేశాడు? ఇంత వరకు తీసిన సినిమాలేవైనా బయటకు వచ్చాయా? అన్నది కూడా తెలియడం లేదు. కానీ తాజాగా సుప్రిత ఈ వ్యక్తి గురించి వేసిన పోస్ట్ మాత్రం అందరినీ కదిలిస్తోంది.

సొసైటీ ఫెయిల్డ్ హియర్ అంటూ బ్రోకెన్ హార్ట్ ఎమోజీని పెట్టి పోస్ట్ వేసింది. జీవితాంతం నిన్ను మిస్ అవుతూనే ఉంటాం అన్నా.. నా బాధలు ఎవరికి చెప్పుకోవాలి.. నీ బాధలు వినడానికి నేను లేకుండా చేశావ్ కదా అన్నా.. ఈ సోదరి నీకు ఎల్లప్పుడూ అండగానే ఉంటుందన్నా.. ప్లీజ్ త్వరగా తిరిగి రా అన్నా.. మిస్ యూ కేపీ అన్నా.. నువ్వు ఎక్కడున్నా టైగరే అంటావు గా.. నీ ఆత్మకు శాంతి కలగాలి అన్నా.. అంటూ సుప్రిత వేసిన పోస్ట్ అందరినీ కదిలిస్తోంది. మరి ఈ కృష్ణ ప్రసాద్‌కి సుప్రితకి ఎక్కడ ఎలా పరిచయం ఏర్పడిందని తెలియడం లేదు. ఇక సురేఖా వాణి సైతం ఈ వార్త మీద స్పందిస్తుందో చూడాలి. కృష్ణ ప్రసాద్ డ్రగ్స్ కేసులోనూ అరెస్ట్ అవ్వడం అందరికీ తెలిసిందే. ఇక అప్పులు, ఇతర ఆర్థిక సమస్యలు, ఈ డ్రగ్స్ కేసులతో డిప్రెషన్‌లోకి వెళ్లి ఇలాంటి నిర్ణయం తీసుకుని ఉంటారని అంతా అనుకుంటున్నారు.

సుప్రిత ప్రస్తుతం సిల్వర్ స్క్రీన్ మీదకు వచ్చేందుకు రెడీ అవుతోంది. అమర్ దీప్‌తో కలిసి సుప్రిత ఓ మూవీని చేస్తోంది. అది కంప్లీట్ కాక ముందే మరో ప్రాజెక్టుని కూడా రెడీగా పెట్టినట్టుగా సమాచారం. వరుసగా చిత్రాలు చేస్తూ సుప్రిత ఇక సిల్వర్ స్క్రీన్ మీద సత్తా చాటాలని గట్టిగానే ఫిక్స్ అయిందనిపిస్తోంది.



# నా తప్పే.. క్షమించండి...

టాలీవుడ్ లో కలర్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్టైనర్స్ తో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు కృష్ణ వంశీ. గతంలో 'గులాబీ' 'నిన్నే పెళ్లాడతా', 'సింధూరం', 'అంతఃపురం', 'మురారి', 'ఖడ్గం', 'చందమామ' లాంటి మెమరబుల్ మూవీస్ తీశారు. గత కొన్నేళ్లుగా ఆశించిన విజయాలు అందుకోలేకపోతున్నారు. ఇక తాజాగా ట్విట్టర్ ఎక్స్ లో చిట్ చాట్ నిర్వహించిన వంశీ.. ఫ్యాన్స్ అడిగే ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. భక్తి సినిమాలో హీరోయిన్ ని గ్లామర్ రోల్ లో చూపించడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు.

తెలుగు ప్రేక్షకులకు క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణ వంశీ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. కుటుంబ కథా చిత్రాలతో టాలీవుడ్ లో తనకంటూ ఓ మార్క్ క్రియేట్ చేసుకున్నారు. ఈ క్రమంలో ఎన్నో ఘన విజయాలు సాధించారు. అయితే గత కొన్నేళ్లుగా ఆయన తెరకెక్కించిన సినిమాలేవీ బాక్సాఫీస్ దగ్గర పెద్దగా ఆడలేదు. వైవిధ్యమైన కథలు, విభిన్నమైన జోనర్స్ ట్రై చేస్తున్నా వర్కౌట్ అవ్వడం లేదు. దీంతో కాస్త గ్యాప్ తీసుకున్న దర్శకుడు.. సోషల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు అభిమానులతో టచ్ లో ఉంటున్నారు. తాజాగా ట్విట్టర్ లో నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు ఆసక్తికరమైన సమాధానాలు ఇచ్చారు.

కృష్ణవంశీ నుంచి సినిమా వచ్చి దాదాపు రెండేళ్లు దాటిపోవడంతో, ఆయన త్వరలోనే మంచి చిత్రంతో రావాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. కంప్లీట్ హర్రర్ జోనర్ లో ఓ మూవీ చేస్తే చూడాలని ఉందంటూ ఓ అభిమాని కామెంట్ పెట్టారు. దీనికి దర్శకుడు స్పందిస్తూ.. "నాకు కూడా హారర్ ఫిలిం చేయాలని చాలా ఇంట్రెస్ట్ ఉంది. చేద్దాం. వేరే లెవల్ లో ట్రై చేద్దాం. కొంచం టైం పడుతుంది" అని అన్నారు. అలాగే ఓ రాబరీ సినిమా కూడా చేయాలని మరో ఫ్యాన్ కోరగా.. "తప్పుని గొప్పగా కీర్తించకూడదు. అలాంటి సినిమాలు నేను చేయలేను.. చేయను కూడా. సినిమా అనేది ప్రజల మనస్సులలో తప్పుడు ఆలోచనలను రేకెత్తించకూడదు అని నేను భావిస్తున్నాను" అని బదులిచ్చారు.

'శ్రీ ఆంజనేయం' లాంటి భక్తి సినిమాలో హీరోయిన్ ఛార్మీని ఎందుకు అలా చూపించారు? అని మరో నెటిజన్ ప్రశ్నించగా.. అది తన తప్పేనని కృష్ణ వంశీ సమాధానమిచ్చారు. "తప్పేనండీ... క్షమించండి.. తీరని సమయాలు తీరని చర్యలు తీరని పనులు" అని రాసుకొచ్చారు. నితిన్, ఛార్మీ కౌర్ జంటగా కృష్ణవంశీ తెరకెక్కించిన చిత్రం 'శ్రీ ఆంజనేయం'. రెండు దశాబ్దాల క్రితం వచ్చిన ఈ ఫాంటసీ మూవీ ఫ్లాప్ అయింది. ముఖ్యంగా ఇందులో ఛార్మీ పాత్రను తీర్చిదిద్దిన విధానంపై అప్పట్లోనే విమర్శలు వచ్చాయి. ఒక భక్తి సినిమాలో 'పూలగుమగుమ' లాంటి పాట పెట్టడం ఏంటని, దీంట్లో హీరోయిన్ గ్లామర్ డోస్ శృతిమించిందని దర్శకుడిని ట్రోల్ చేసారు. అయితే అలా చూపించడం తన తప్పేనని ఇన్నేళ్లకు అంగీకరించారు.

రామ్ గోపాల్ వర్మ శిష్యుడైన కృష్ణ వంశీ.. 1995లో 'గులాబీ' సినిమాతో దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. 'నిన్నే పెళ్లాడతా', 'సింధూరం', 'అంతఃపురం', 'సముద్రం', 'మురారి', 'ఖడ్గం', 'డేంజర్', 'రాఖీ', 'చందమామ', 'మహాత్మా' వంటి ఎన్నో మంచి సినిమాలకు ప్రేక్షకులకు అందించారు. అయితే 2011 తర్వాత వచ్చిన 'మొగుడు', 'పైసా', 'గోవిందుడు అందరివాడేలే', 'నక్షత్రం' లాంటి చిత్రాలు డిజాస్టర్లుగా మారాయి. ఆరేళ్ళ విరామం తర్వాత తీసిన 'రంగమార్తాండ' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది కానీ, కమర్షియల్ గా సక్సెస్ సాధించలేదు. ప్రస్తుతం ఎనిమిది తొమ్మిది కథలు రాస్తున్నాని, అవన్నీ ప్రాసెస్ లో ఉన్నాయని దర్శకుడు చెబుతున్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,